# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త





## శివయ్య సేవలో నటి సమంత

### అభిమానుల సందడి



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ప్రముఖ సినీ నటి సమంత కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు. ఆమె వచ్చినట్లు తెలుసుకున్న అభిమానులు ఆమెను చుట్టుముట్టారు. శనివారం శివయ్య సేవకు వచ్చిన ఆమె ఇక్కడ నిర్వహించే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ఆమెకు మృత్యుంజయ ఆలయం వద్ద వేద పండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లను ఎఇఓ సతీష్‌మాలిక్, పిఆర్ఓ రవిలు పర్యవేక్షించారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనారాయణస్వామి రథోత్సవం



శాంతిపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండలంలోని కెనమాకులపల్లిలో వెలసిన శ్రీ లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మొక్కులు కలిగిన భక్తులు రథంపై బొరుగులు, మిరియాలు, అరటిపళ్లు, చిల్లర నాణేలు చల్లి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, ఉద య్, రమేష్, మణి, చంద్ర, గోపాల్, శివ, కోదండప్ప, రాధాకృష్ణ, ఆంజనేయరెడ్డి, సుగుణమ్మ పాల్గొన్నారు.

# టిటిడిలో ఐదేళ్ల అవకతవకలపై ఏసిబి విచారణ

### గోశాల పూర్వసంచాలకుడు హరినాధ్‌రెడ్డి అక్రమాలపై దర్యాప్తు -టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:

హిందువులు గోమాతలను తల్లితో సమానంగా బావిస్తారని, అలాంటి గోవులపై కొందరు అసత్య ఆరోపణలు చేయడం దారుణమని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆవేదన చెందారు. టిటిడిలో గత ఐదేళ్ళ పాలనలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తిసహకారం అందిస్తామని,అవకతవకలపై ఏసిబి విచారణ కోరుతామని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మందులు,గడ్డి ఇతర రాష్ట్రాల నుండి గోవుల కోనుగోలులో భారీగా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. గత గోశాల సంచాలకుడు డాక్టర్ హరినాధరెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్‌లాగా భావించి భారీ అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. గోవులు ప్రసవమయ్యాక గోవులు ఏమయ్యాయో టిటిడిలో లెక్కలు లేవని ఆయన ఆరోపించారు. శనివారం ఉదయం తిరుపతిలోని ఎస్వీగోశాలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, శాంతారామ్, నరేశ్‌కుమార్, అఖిలభారత గోసంరక్షణ ప్రధాన కార్యదర్శి కోటి శ్రీధర్‌తో కలసి పరిశీలించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - ప్రతి నెల మూడవ శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం
### - ఎమ్మెల్యే సునీల్ కుమార్, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్



గూడూరు, ఏఫ్రిల్ 19, ప్రభాతవార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. శనివారం గూడూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో వ్యర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు ప్రతి నెలా మూడో శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, లేకుంటే అనేక రకాల వ్యాధులు వస్తాయి. ఈ వ్యర్థాలు పై అవగాహన కార్యక్రమం చేసుకోవడం సంతోషం అన్నారు. మనకంటే ముందు అభివృద్ధి చెందిన జపాన్ లాంటి దేశాలులో గత 30 ఏళ్ల క్రితమే ఈ వ్యర్థాలు భూగర్భంలో చేరి తాగు నీరు కలుషితం అయిపోయి కాన్సర్ కారకాలుగా మారిపోయాయి అని నిర్ధారణ అయిందిని తెలిపారు. యూరప్ దేశాలలో ఈ వ్యర్థాలతో అనేక రకాల మెటల్‌లు తయారు చేసి సంపద సృష్టిస్తున్నారు. ప్రతి నెలా మూడో శనివారం ప్రజలు తో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రజలకు ఇబ్బందిగా మారిన సూళ్లూరుపేటలో డంపింగ్ యార్డును తొలగించేందుకు ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సహకారంతో నియోజక వర్గం అభివృద్ధి చేస్తామని తెలిపారు. గూడూరు చెరువును ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులుకు నిధులు మంజూరు చేస్తామని, అసంపూర్తిగా ఆగిపోయి నగూడూరు వన్ టవున్ టూ టవున్‌లను కలిపే ఫ్లై ఓవర్ బ్రిడ్జి రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని, మంత్రితో మాట్లాడి తెలుగు గంగ నీరు గూడూరుకు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, కాంట్రాక్టర్ నిర్మాణంలో ఆలస్యం చేయడంతోనే గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం ఆలస్యం అయిందని, తొందర్లో పూర్తి చేస్తామని చెప్పారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర లో బాగంగా పరిసరాలును శుభ్రంగా ఉంచుతున్న మున్సి పల్ కార్మికులకు చేతులు ఎత్తి నమస్కరిస్తున్న అని కలెక్టర్ వెంకటేశ్వర రావు తెలియచేసారు. గూడూరులో ఆగిపోయిన ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తి చేయాలని, పంబలేరు వాగుపై బ్రిడ్జి పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మేనన్, గూడూరు డి.ఎస్.పి గీతాకుమారి, గూడూరు కమిషనర్ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో మధుసూదన్ రావు, నాయకులు పులిమి శ్రీనివాసులు, గుండాల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# మీ బాధ్యత భావితరాల భవిష్యత్తుకు భద్రత

### స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో ...
### ఎంఎల్ఏ పులివర్తి నాని, ఎస్పీ హర్షవర్ధన్ రాజు




చంద్రగిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు మీ బాధ్యతగా భావించినట్లయితే భావితరాల భవిష్యత్తుకు తగిన భద్రత లభించగలదని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం ఎంఎల్ఏ, ఎస్పీ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విజన్ 2047 అమలుకు నిర్విరామ కృషి జరుగుతున్నట్లు తెలిపారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమన్వయంతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నట్లు తెలిపారు. శ్రీ సిటీ వద్ద మరో వెయ్యి ఎకరాలు పరిశ్రమల కోసం కేటాయిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాకారం కోసం విద్యార్థి దశ నుండే పారిశుధ్య నిర్మూలన పట్ల అవగాహన చెందాలన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థినులు ధామిని, జ్యోష్ణ మాటలు ఆకర్షితులైన ఎంఎల్ఏ వారం రోజుల్లో గిఫ్ట్‌లు అందజేయనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనకు విద్యార్థులు తమ ఇంటి నుండి, తరగతి గది నుండి ప్రారంభించాలన్నారు. తద్వారా మన ఇల్లు, పంచాయతీ అంచెలంచెలుగా విజన్ 2047 వైపు ముందుకు వెళ్ళగలదన్నారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో తడి చెత్త, పొడి చెత్త, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శుభ్రంచేశారు. అనంతరం ర్యాలీగా టవర్ క్లాక్ వద్దకు చేరుకుని మానవహారం నిర్మించారు. అక్కడి నుండి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై నినదిస్తూ ఎంపిడిఓ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, మార్కెట్‌యార్డు చైర్మన్ గౌస్ భాషా, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ, టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, తుడా మాజీ డైరెక్టర్ ఏజి పల్లి బాల, మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసిరెడ్డి, తెలుగుయువత మండల అధ్యక్షుడు రాజులగారి వినోద్‌కుమార్‌రెడ్డి, టిడిపి యూనిట్ 40 ఇన్‌చార్జ్ ఆదూరి నాగరాజ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని, నాయకులు, వీరంగారి రమేష్ రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, ముడిపల్లి సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### గోవిందధామంలో ఎంఎల్ఏ పనుల పరిశీలన

గోవిందధామంలో జరుపుతున్న పనులు శనివారం ఎంఎల్ఏ పులివర్తి నాని కూటమి నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మహాప్రస్థానం కమిటీకి పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు.

# కుప్పం మున్సిపాలిటీలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ

### - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఇ- వేస్ట్)ను మున్సిపల్ అధికారులు సేకరిస్తారని అందుకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ కోరారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఇ - వేస్ట్ సేకరణ వాహనాన్ని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబులతో కలసి ఆయన ప్రారంభించి ప్రసంగించారు. గతంలోనే సిఎం చంద్రబాబునాయుడు ముందస్తు చర్యగా జన్మభూమి కార్యక్రమంతో పాటు పారిశుధ్యానికి పెద్దపీట వేశారన్నారు. ప్రప ంచాన్ని నేడు ఇ - వేస్ట్ అనేది కలవర పెడుతోందన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించకుంటే వివిధ సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. పరిశ్రమల తయారీదారులు సైతం ఒకసారి వాడిన వస్తువులను మరలా వినియోగించలేని రీతిలో రూపొందిస్తున్నారన్నారు. తద్వారా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు అధికమవుతుంటాయన్నారు. కుప్పంలో ప్రతి ఇంటికి మున్సిపల్ సిబ్బంది ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ వాహనంలో వస్తారని ప్రజలు తమ ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వారికి అందించాలని సిఎం చంద్రబాబునాయుడు పిలుపు మేరకు స్వచ్ఛకుప్పం సాధనకు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర నేతలు గోపీనాథ్, డా॥ వెంకటేష్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, కౌన్సిలర్ జాకీర్, ఎఇ ఆంజనేయులు, నేతలు కన్నన్, మునిరత్నం, రమేష్, మెప్మా జగదీష్, మున్సిపల్ సిబ ్బంది







# ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సక్రమంగా పారేయాలి

## కమిషనర్ మంజునాథ్ గౌడ్

పుత్తూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పుత్తూరు మునిసిపాలిటీలో పలు స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ మార్కెట్‌లో విస్తృతంగా పర్యటించి షాపుల యజమానులను కలిసి తడి, పొడి చెత్తతో పాటు హానికరమైన చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని తెలిపారు. అలాగే పాడైన టివి, కంప్యూటర్, ఛార్జర్లు వంటి ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను ప్రభుత్వం అనుమతి పొందిన రీసైక్లింగ్ కేంద్రాల్లోని వ్యర్థాలకు తరలించాలని తెలిపారు. మునిసిపల్ కార్యాలయంలోని కంప్యూటర్లు, ప్రింటర్లు, ఆఫీస్ ఫైల్స్, పరిసరాలను శుభ్రం చేశారు. మునిసిపల్ ఆఫీస్‌లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల నుంచి పాడైన టివి, వైర్లు, కంప్యూటర్ కీబోర్డులు, మానిటర్, ప్రింటర్లను సేకరించి మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌లకు తరలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సరైన రీతిలో పారవేయకపోతే పర్యావరణం, ప్రజారోగ్యంపైన కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యంతోనే మంచి ఫలితాలు సాధించగలమని తెలిపారు.

తర్వాత మునిసిపల్ ఆఫీస్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


వ్యర్థాలను సేకరిస్తున్న కమిషనర్

# చిట్టత్తూరు పోస్టుమెన్ నగదుతో పరారీ?

తొట్టంబేడు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

కోవనూరు పరిధిలో ఉన్న చిట్టత్తూరు బ్రాంచిపోస్టుమెన్ మంగళవారం నుంచి విధులకు హాజరవ్వడం లేదు. మంగళవారం చైతన్య బిపిఎంలా డబ్బులు సుమారు రూ.1.25లక్షలు మరియు ఆర్‌డి, ఆర్‌పిఎల్, పోస్టాఫీస్ సేవింగ్స్ మొత్తం కలిపి ఎక్కువ మోతాదులోనే తీసుకుని పరారమైనట్లు ప్రాథమిక సమాచారం. చైతన్య తల్లిదండ్రులు మాత్రం తమకు ఏమీ తెలియదని వ్యవహరిస్తునానరు. చైతన్య కుటుంబానికి గుర్తింపు పొందిన వైద్యుని వద్ద సొంత మందుల దుకాణం ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



చిట్టత్తూరు గ్రామంలో ఉన్న పోస్టల్ కార్యాలయం










# అర్హులైన రైతులకే నష్టపరిహారం

## - క్రిస్ సిటీ పనులు త్వరగా పూర్తి చేయాలి



చిల్లకూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్క రైతులకి నష్టపరిహారం అందిస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం చిల్లకూరు మండలంలోని తమ్మినిపట్నం గ్రామంలో ఏర్పాటు అవుతున్న క్రిస్ సిటీ పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రిసిటీకి భూములు ఇచ్చిన ప్రతి ఒక్క రైతుకి నష్టపరిహారం అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. నష్టపరిహారం రానీ వారు కూడా ఉంటే వారికి తప్పకుండా నష్టపరిహారం అందిస్తామన్నారు. ప్రశాంత వాతావరణంలో పరిశ్రమలు పనులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కావాలని ఎవరైనా రైతులు పరిశ్రమలు ఏర్పాటుకు జరుగుతున్న పనులను అడ్డగించితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకి ఎలాంటి నష్టం జరగకుండా చూసేందుకే మేమంతా ఉన్నామన్నారు.

### క్రిసిటీలోని పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

బి వి ఎస్ ఆర్ కంపెనీ వాళ్ళు చేపడుతున్న క్రిసిటీ అభివృద్ధి పనుల్లో భాగంగా మౌలిక సదుపాయాల నిర్మాణాలైనా లేఅవుట్లు, రోడ్లు, మంచినీటి ట్యాంకులు, బ్రిడ్జిల పనుల పురోగతిని సమీక్షించారు. ఈ పనులను నిర్దేశిత గడువులోగ పనులు పూర్తి కావాలనీ గుత్తేదారులను, అధికారులను తెలిపారు. కలెక్టర్ వెంట గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గుత్తేదారు గోపాలరెడ్డి, జనరల్ మేనేజర్ చెన్నకేశవులు, తాసిల్దార్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.




# గ్రామాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలి

## -జిల్లా మలేరియా అధికారి



తవణంపల్లె, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: గ్రామాల్లో దోమలను నివారించి అంటువ్యాధులను అరికట్టాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ అన్నారు. శనివారం ఆయన తవణంపల్లె పీహెచ్‌సీని సందర్శించారు. అనంతరం మండలంలోని వైద్యసిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈఏడాది జనవరి నుండి ఏప్రిల్ వరకు ఎన్నడూ లేని విధంగా మండలంలో 9 డెంగ్యూ కేసులు ఎందుకు నమోదయ్యాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఫ్రైడే, డ్రైడే సక్రమంగా అమలు చేసి దోమలు, లార్వాలను అరికడితేనే డెంగ్యూ కేసులను తగ్గించే అవకాశముంటుందని తెలిపారు. అలాగే దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, అందుకు అవసరమయ్యే మందులు, పరికరాలు సిద్దంగా వున్నాయని వేణుగోపాల్ తెలిపారు. అలాగే దోమల నివారణకు సంభందించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి కేశవ్ నారాయణ, అసిస్టెంట్ మలేరియా అధికారి రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ శివ సుబ్రమణ్యం, సూపర్‌వైజర్లు నారాయణ, రాజశేఖర్, సుబ్రమణ్యంరెడ్డి, హరి, నిర్మలమ్మ, రెడ్డమ్మ, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.













## స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో

# ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

## డీఆర్వో నరసింహులు

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : ఏపీ ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని డీఆర్వో నరసింహులు తెలిపారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డీఆర్వో నరసింహులు, కలెక్టరేట్‌లోని జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. డీఆర్వో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రతి ఒక్కరు కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల మూడవ శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ అనే ప్రధాన అంశంతో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టరేట్‌లోని ప్రతి కార్యాలయంలో అన్ని పరిసరాలను ఫైలును పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ వేస్ట్ సేకరణ ( ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ) ప్రధానంశం అని తెలిపారు. అన్ని కార్యాలయాల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను, చెత్త, ఇతర వ్యర్థాలను రీసైక్లింగ్ చేయాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతను పాటించే విషయంలో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు. జిల్లా అధికారులు సిబ్బందితో కలిసి డీఆర్వో స్వచ్ఛంద గురించి అందరూ చేత ప్రతిజ్ఞ చేయించారు.






## ఘనంగా కళ్యాణ వేంకటేశ్వరుని ఊంజల్‌సేవ

**నారాయణవనం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**



నారాయణవనంలోని కళ్యాణవెంకటేశ్వరుని ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధద్ర వ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. అనంతరం 5 గంటల నుంచి గంట పాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నెయ్యి దీపాలను వెలిగించారు. ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ భరత్, సిబ్బంది కైలాసం, సాంబయ్య, మోహన్, మూర్తి, మురళి, అర్చకులు పాల్గొన్నారు.

## అవనాక్షమ్మ అమ్మవారి ఆలయం ప్రధాన అర్చకులు మృతి

**నారాయణవనం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**



మండలంలోని సముదాయం గ్రామ దేవత టిటిడి అనుబంధ ఆలయం ప్రధాన అర్చకులు పన్నీర్ సెల్వం శనివారం సాయంత్రం మృతి మృతి చెందారు. తరతరాలుగా అవనాక్షమ్మ అమ్మవారి ఆలయ అర్చకులుగా వీరి కుటుంబం నుంచే వున్నారు. ఆయన మృతి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, టిటిడి అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు.

## బిల్లులు అందించే దిక్కేది...

**సత్యవేడు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**



మామిడి రైతుల కష్టాలు పట్టించుకునే దిక్కు లేదని పలువురు రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా పూత దశకు వచ్చిన వెంటనే అవి రాలిపోతున్నాయని, వాటికి సరైన మందులు ఎలా వాడాలో చెప్పేవారు కరువయ్యారని రైతులు చెబుతున్నారు. దీనికి తోడు పురుగు మందుల షాపుల్లో ఏ రకమైన వస్తువులు తీసిన బిల్లులు ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అదే విధంగా పలువురు పట్టా, డీకేటీ భూములను రైతులు తమ భూములకు సంబంధించి కేవైసీ చేసుకునే విషయాల్లో అనుమానాలు, ఇతర సమస్యలు ఉన్నా పట్టించుకునే దిక్కు లేదని, వ్యవసాయ శాఖ అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండడమే గగనమైపోయిందని మండల రైతుల వాపోతున్నారు. ప్రభుత్వ పరంగా సబ్సిడీ పథకాలు, పౌర శక్తి పథకాల విషయాలపై సరైన అవగాహన కార్యక్రమాలు కూడా మండలంలో నిర్వహించడం లేదని రైతులు వాపోతున్నారు.

## జే ఈ ఈ మెయిన్స్ లో అశ్వమేధ విజయ దుందుభి.

**తిరుపతి విద్య ఏప్రిల్ 19 ప్రభాత వార్త**




స్థానిక ఎంఆర్ పల్లి సర్కిల్ నందు గల అశ్వమేధ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు శనివారం ఎన్ టి ఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అద్భుతంగా రాణించినట్లు డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రత్,గోవర్ధన లు తెలిపారు. అత్యధిక ఫలితాలు సాధించిన విద్యార్థులు పి నిఖిల్ 253, కె యశశ్రీ 3089,ఎం మోనిష 3110,బి సిద్దార్థ 41 13, సివి రేవంత్ 4600,జి వెంకటరెడ్డి 6624, 40 మంది విద్యార్థులకు గాను 18 మందికి పైగా జేఈ అడ్వాన్స్ కు క్వాలిఫై అయినట్లు తెలిపారు వీరందరినీ ప్రిన్సిపాల్లు సుమతి, రామయ్య,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## విసికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ నారాయణ గౌడ్

**తిరుపతి విద్య ఏప్రిల్ 19 ప్రభాత వార్త**



ఎస్వీ యూనివర్సిటీలో ఎటువంటి ఫెలోషిప్స్ లేకుండా పరిశోధనలు చేస్తున్న ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు నెలకు 3000 రూపాయలు మంజూరు చేయడం శుభ పరిణామం అని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఉపకులపతి ఆచార్య అప్పారావును దుశ్యాలువ తో సన్మానించారు. డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ విసీ ఆచార్య అప్పారావు పేద విద్యార్థుల పక్షపాతి అనేందుకు నిదర్శనం 75 సంవత్సరాల యూనివర్సిటీ చరిత్రలో రూసా నిధులనుండి 3 కోట్ల రూపాయలు పేద పరిశోధక విద్యార్థుల స్కాలర్షిప్స్ కు కేటాయించడం సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. చాలామంది పేద విద్యార్థులు డబ్బులు లేక మధ్యలోనే పరిశోధనలను ముగిస్తున్నారని భవిష్యత్తులో ప్రతి పేద విద్యార్థి పరిశోధనలు చేసుకునేందుకు ఇది మంచి అవకాశం అన్నారు. విసీని సన్మానించిన వారిలో పవన్ కుమార్ యాదవ్, మహేష్ ,రమేష్, మోహన్ కృష్ణ, గోపాల్ ,విష్ణు తదితరులు ఉన్నారు.

## స్వర్ణాంధ్రా సాధించాలంటే స్వచ్ఛాంధ్ర సాదించాలి!

**ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి**

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



స్వర్ణాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు లక్ష్యమని అది సాధించుటకు మనం స్వచ్ఛంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనసభ్యుడు బొజ్జ వెంటకసుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని భాస్కరపేటలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ అంధ్ర' కార్యక్రమాలకు ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిదిగా వచ్చారు.మున్సిపల్ కమిషనర్ బి.యస్.గిరికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మున్సిపల్ ప్రత్యేకాధికారి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సభలో ప్రజలనుద్దేశించి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తాను శాసనసభ్యుడుగా బాధ్యతలు చేపట్టిన వెంటనే చేపట్టిన మొదటి కార్యక్రమం స్వచ్ఛ శ్రీకాళహస్తి. పట్టణంలోని ఓటేరుకాలువ ఎన్నో సంవత్సరాల నుంచి పరిశుభ్రం చేయలేదు. అయితే తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే మున్సిపల్‌మంత్రి నారాయణతో చర్చించి రూ.57లక్షలు ప్రత్యేక గ్రాంటు సాధించి ఓటేరు కాలువను శుభ్రం చేసామన్నారు. ఇక అస్తవ్యస్తంగా ముళ్ళ పొదలు, పిచ్చిమొక్కలతో నిండిన ఏరియా ఆసుపత్రి రోడ్డును శుభ్రం చేయించి అక్కడ వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పవిత్ర స్వర్ణముఖి నదిని పరిశుభ్రం చేయించామని తెలిపారు. ఇలా పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.మున్సిపల్ ప్రత్యేకాధికారి,ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.మున్సిపల్ పరిధిలోని ప్రజలు మున్సిపల్ అధికారులు బుట్టలు అందించినా తడిపొడి చెత్తలను వేర్వేరుగా వేయాలని సూచించినా తమ ఇళ్ళలోని చెత్తలను మున్సిపల్ కాలువల్లో పోస్తున్నారని దాంతో కాలువల్లో నీళ్ళు ముందుకు సాగక నిలిచిపోయి దుర్గంధ భరితంగా మారుతుందని వివరించారు.ప్రజలు చైతన్యవంతులై తమ ఇళ్ళలోని చెత్తలను మున్సిపల్ ట్రాక్టర్ వచ్చినపుడు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం నాయకులు జి.విజయకుమార్‌నాయుడు,రంగినేని చెంచయ్యనాయుడు,కంఠా రమేష్,జీలాని, వేలు,పేట బాలాజిరెడ్డి,గోవిందు,శివ,మాజీ వైస్ చైర్మెన్ మిన్నల్ రవి,సన్ని,రామకృష్ణ,కోబాక లక్ష్మణ్,గుమ్మడి దశరధాచ్చారి,యాదగిరి,మణి,రామమూర్తి తదితరులు హాజరయ్యారు.

## పవన్ గురించి మాట్లాడితే బయట తిరగనివ్వం

**రోజా దిష్టిబొమ్మ దగ్ధం**

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ గురించి కానీ వారి కుటుంబం గురించిమరో సారి విమర్శిస్తే మాజీ మంత్రి రోజాను బయట తిరగనివ్వమంటూ శనివారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట ధ్వజమెత్తారు. శనివారం పట్టణంలోని పెండ్లిమండపం వద్ద ఆమె రోజా దిష్టిబొమ్మను దగ్ధం చేసారు.రోజా చిత్రపటానికి చెప్పుల మాల వేసి ఊరేగింపు జరిపారు. ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. పెండ్లిమండపం వద్ద దగ్ధం చేసారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల తిరుపతి మాజీ మంత్రి రోజా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమారుని గురించి అనుచిత వ్యాఖ్యాలు చేసారని ధ్వజమెత్తారు. నగరి ప్రజలు బుద్ధి చెప్పినా రోజా తీరు మారలేదన్నారు.ప్రజలు మరచిపోతున్నారని ఎలాగైనా లైమ్‌లైట్‌లో ఉండటానికి ప్రయత్నిస్తూ చిల్లర మాటలు మాట్లాడుతూ గుర్తింపు పొందాలనుకుంటున్నారని అయితే పవన్‌కళ్యాణ్ అభిమానులు సహించరనే విషయం తెలుసుకునే రోజు దగ్గర పడిందన్నారు.పార్టీ నాయకుని వద్ద ప్యాకేజీలు పొంది పవన్‌కళ్యాణ్ గురించి అవాక్కులు చెవాక్కులు పేలుతున్నారని ధ్వజమెత్తారు.మరోసారి రోజా వాగితే ఆమె ఇంటిని ముట్టడిస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున వీరమహిళలు,కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, తోట గణేష్, చిన్నతోటి నాగరాజు, చంద్రశేఖర్‌రావు, లక్ష్మీ,రాజ్యలక్ష్మీ, నితీష్, వెంకటరమణయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, శీను, వినోద్, లక్ష్మణ్, మహేష్, సురేష్, దుమ్ముదినేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

**తిరుపతి విద్య ఏప్రిల్ 19 ప్రభాత వార్త**



జే.ఈ.ఈ మెయిన్స్ ఫలితాలలో తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారాని డి.జి.యం కొండలరావు తెలిపారు.ఓపెన్ క్యాటగిరిలో ఎం.భానుచరణ్ రెడ్డి 158 (ఈడబ్ల్యుఎస్7), మణిదీప్ రెడ్డి 274,నిఖిల్ 386,ధనుష్ 466 (ఓ బి సి66),హిమేష్ రాఘవ చంద్ర 502(ఓ బి సి70), కార్తీక్ శ్రీ 1072,యశ్విత 1535,బాలాజీ సాయి చరణ్ 1654,గగనాదిత్య రెడ్డి 2126 వంటి అత్యుత్తమ ర్యాంకులతో పాటు మొదటి 1000 లో 6, మొదటి రెండువేలలో 8, ఐదువేలలో 14, పదివేలలో 24,ఇరవై వేల లో 39,30 వేలలో 56 ర్యాంకులు ఒక్క ఓపెన్ కేటగిరీలోనే సాధించారని,రికార్డు స్థాయిలో 500 మందికి పైగా విద్యార్థులు అడ్వాన్సుడ్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కోర్ డీన్ శ్రీనివాసరావు,డీన్ వేణుగోపాల్,ప్రిన్సిపాల్ సురేష్ ,ఐఐటి ఫ్యాకల్టీ విజయకుమార్, అభిషేక్,చిట్టిబాబు, దుర్గాప్రసాద్,ఎ.జి.యం గోపీచంద్ అభినందించారు.

## జేఈఈ మెయిన్స్ లో బి.వి.కే.కాలేజి విద్యార్థులు సంచలనం

**తిరుపతి విద్య ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



ఎన్ టి ఎ విడుదల చేసిన జెఇఇ మెయిన్స్ 2025 ఫలితాలలో తిరుపతిలోని అమరావతి ఐఐటి అకాడమీ (బి.వి.కే జూనియర్ కాలేజి) లో జాతీయ స్థాయిలో బి. అరుణ్ కుమార్ రెడ్డి 82 ర్యాంకు,వి.కేయుష్ సాయి 1072 ర్యాంకు,టి. వంశీకృష్ణ 1748 ర్యాంకు, కె.సాయి సంతోష్ 3172 ర్యాంకు,వై.మనీష్ 3852 ర్యాంకు,యం.సాయి నికిత 4233 ర్యాంకు,2. లకిత హాసిని 4467 ర్యాంకు,జి.లక్ష్మీ మాధురి 5192 ర్యాంకు,పి.రుతిక్ 5453 ర్యాంకు,టి.మానస్ కుమార్ 5569 ర్యాంకు,టి.నీరజ్ 5811 ర్యాంకు,వి.కార్తిక్ సాయి తేజ 5887 ర్యాంకు,డి. ఈశ్వర్ రెడ్డి 6144 ర్యాంకు,జి.లాష్య 6291 ర్యాంకు,కె.విజయ రామితీతీ రెడ్డి 7247 ర్యాంకు,ఎ.రోహన్ తేజ 9615 ర్యాంకులను సాధించారు.జాతీయస్థాయిలో 2500 లోపు 03 ర్యాంకులు, 5000 లోపు 07 ర్యాంకులు,10000 లోపు 16 ర్యాంకులు,20000 లోపు 60 ర్యాంకులు సాధించారని చైర్మెన్ తెలిపారు.75 మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు 95 శాతం సాధించారని చైర్మెన్ బి.వి. కృష్ణారెడ్డి తెలిపినారు.ఇంత ఉన్నత స్థానం సాధించడం ఎంతో ముదావహం అని,ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు,అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల వైస్ చైర్మెన్ పార్థీవ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## జేఈఈ మెయిన్స్ లో శ్రీచైతన్య ప్రభంజనం

**తిరుపతి విద్య ఏప్రిల్ 19 ప్రభాత వార్త**



ఎన్ టి ఎ విడుదల చేసిన జే ఈ ఈ మెయిన్స్ 2025 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో జాతీయస్థాయిలో మంచి ర్యాంకులు సాధించారు. తిరుపతి జోనుకు చెందిన విద్యార్థులు వివిధ విభాగాలలో పి. కృష్ణ వంశీ 331వ ర్యాంకు, ఇ.జశ్వంతి 458,సి. ద్వారక్ 723, ఎం.జి.సూర్య 818, బి ఎ రెడ్డి 1000, బి అన్విత్ 1214, ఎం ముని కృష్ణ 1329, సి సహస్ర 1742, కే అభిరామ్ 1885, కె.సతీష్ 1968,ఒ. మోక్షిత్ 2622,సి.వరుణ్ తేజ 3642, కె.మంజు నాథ మహర్షి 5001,వి. నిఖిలేశ్వర్ రెడ్డి 5268, యం.హర్షిణి 5315 యు. హర్షిత బ్రైటి 5361,యు. ఉజ్వల్ సాయి రెడ్డి 5527, వంటి అత్యుత్తమ ర్యాంకులతోపాటు పదివేల లోపు ర్యాంకులు 26 మంది, ఇరవై వేల లోపు ర్యాంకులు 46 మంది సాధించడంతో పాటు దాదాపుగా 85 మంది విద్యార్థుల వరకు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైనటువంటి ఎన్ ఐటి ఐఐఐటీ లలో సీట్లు సాధించగలిగే ర్యాంకులు పొందారు. అలాగే మే 18 న జరగబోవు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు సుమారుగా 450 మంది అర్హత సాదించారు. ఇంతటి ఉత్తమ ఫలితాల సాధన అనేది పటిష్ట ప్రణాళిక, అంకితభావం గల అధ్యాపకులు, పోటీపరీక్షల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఆబ్జెక్టివ్ మెటీరియల్స్ విద్యార్థుల కృషి కారణమని డెరెక్టర్లు సుష్మశ్రీ, నాగేంద్రకుమార్ తెలియజేస్తూ,ర్యాంకులు సాధించిన విద్యార్థులను,అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య తిరుపతి జోన్ ఎ.జి.యం.బి.వి.ప్రసాద్, డీన్లు కె.ఎల్.జి.ప్రసాద్, రామమోహనరావు, శ్రీనివాసరాజు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## రేర్ ఎర్త్స్ పై 21 నుంచీ అంతర్జాతీయ సదస్సు.

**తిరుపతి విద్య ఏప్రిల్ 19 ప్రభాత వార్త**



ఈ నెల 21 వ తేదీ నుంచీ తిరుపతిలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. సైన్స్, టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ రేర్ ఎర్త్ అంశంపై మూడు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఎస్‌వి యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం పద్మావతి యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నాయి. ఈ సదస్సుకు సంబంధించిన వివరాలను యస్వీయూలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీసీ ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మాదాల భూపతి నాయుడు వెల్లడించారు.ముంబై కి చెందిన రేర్ ఎర్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈ సదస్సుకు తోడ్పాటును అందిస్తూ ఉందన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే సమాంతర సదస్సుల్లో సుమారు 200 మంది దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పిస్తారని తెలిపారు. మంచి ప్రాధాన్యత కలిగినటువంటి అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు సదస్సు నిర్వాహకులు ప్రొఫెసర్ బి దేవప్రసాద్ రాజు ప్రొఫెసర్ ఎన్. జాన్ సుష్మా లను అభినందించారు.అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ మాట్లాడుతూ.. 21వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటలకు సదస్సు ప్రారంభం అవుతుందన్నారు.ఈ ప్రారంభ సభకు పద్మావతి మహిళా యూనివర్సిటీ లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం వేదిక కానుందన్నారు.ప్రారంభ సదస్సులో ముఖ్య అతిథులుగా పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ వెన్నం ఉమ,ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు,థాయిలాండ్ కు చెందిన నఖోన్ పాథమ్ రాజ్ భట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జాక్రపాంగ్ కాయిఖో, ఇండోనేషియా కు చెందిన ప్రొఫెసర్ మిత్ర డి జమల్,ఎస్వీయూ పద్మావతి వర్సిటీ రిజిస్ట్రర్లు ప్రొఫెసర్ భూపతి నాయుడు, ప్రొఫెసర్ ఎన్ రజని, రేర్ ఎర్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డాక్టర్ ఎమ్మెల్సీ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సీకే జయశంకర్ , అధ్యక్షుడు డాక్టర్ దీపేంద్ర సింగ్ పాల్గొంటారని వివరించారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మావతి, ప్రొఫెసర్ ఆర్ పి విజయలక్ష్మి, డాక్టర్ ఎంఎల్పీ రెడ్డి, ప్రొఫెసర్ సి కె జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సార్ధక నామధేయుడైన ఆచార్యుడు సర్వోత్తమరావు

**తిరుపతి విద్య ఏప్రిల్ 19 ప్రభాత వార్త**



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో ఆచార్యులు గా పదవీ విరమణ పొంది 25 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా ఆచార్య కె. సర్వోత్తమరావు సన్మాన కార్యక్రమం యస్వీయూ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో శనివారం తెలుగు అధ్యయన శాఖ నిర్వహించింది.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ సర్వోత్తమరావు సుదీర్ఘకాలంగా అధ్యాపకులుగా యూనివర్సిటీకి ఎంతో గొప్ప సేవలు అందించా రని,మూర్తీభవించిన తెలుగు సాహిత్యమని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ.ఎంతో మంది విద్యార్థుల ఉన్నతి కోసం ఆచార్య సర్వోత్తమరావు కృషి చేశారని కొనియాడారు.అధ్యాపకులు,విద్యార్థులు,పలువురు రచయితలు భాషా సాహిత్యాభి మానులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీధర్స్ అకాడమీ ప్రభంజనం

**తిరుపతి విద్య ఏప్రిల్ 19 ప్రభాత వార్త**



తిరుపతి ఎ.ఐ.ఆర్ బైపాస్ రోడ్ లోని శ్రీధర్ అకాడమీ విద్యార్థులు నేడు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో జాతీయ స్థాయిలో వివిధ కెటగిరిలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు చైర్మన్ మద్దినేని శ్రీధర్ తెలియచేశారు.యమ్. మహేష్ 298 ర్యాంకును, యస్. వంశీ కృష్ణ రెడ్డి 756 ర్యాంకును, టి. హరజిత్ 1477 ర్యాంకును, టి.నికేలేశ్వర్ రెడ్డి 4260ర్యాంకును, ఇ. మంజూశ్రీ 6103 ర్యాంకును, పి.మహ్మద్ అబుతాలిబ్ 7843 ర్యాంకును, యస్. మహ్మద్ ఇమ్రాన్ 8240ర్యాంకును, డి. పోషిత 15891 ర్యాంకులను సాధించారని అలాగే జేఈఈ మెయిన్స్ పరీక్షకు 108 మంది విద్యార్థులు హాజరుకాగా జే ఈఈ అడ్వాన్స్ పరీక్షకు 42 మంది విద్యార్థిని, విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు.ఈ ప్రతిభ చూపిన విద్యార్థినీ, విద్యార్థులను చైర్మన్ మద్దినేని శ్రీధర్, అధ్యాపక బృందము అభినందించారు.తమ సంస్థ పాటిస్తున్న అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు.

## కుంట్రపాకంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రపై అవగాహన ర్యాలీ

**తిరుపతిరూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**



స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రపై అవగాహన ర్యాలీని శనివారం కుంట్రపాకం గ్రామ పంచాయతీలో నిర్వహించారు. పంచాయతీలోని గృహిణిలు తడి, పొడి చెత్తలను వేర్వేరుగా అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు చెత్తను ఎక్కబడితే అక్కడ వేయకుండా, గ్రీన్ అంబాసిడర్‌కు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తనపల్లి పంచాయతీ సర్పంచ్ రాచపాళ్యం శుభ పద్మనాభరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎ.యూనీస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**తిరుపతిరూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**



స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై, లింగేశ్వర్‌నగర్ గ్రామ పంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిదుటకు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ ముసుగు కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం లింగేశ్వర్‌నగర్ గ్రామ పంచాయతీలో స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించారు. చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా ప్రతిరోజు ప్రతి ఇంటికి వచ్చి, చెత్త సేకరించే సిబ్బందికి అందజేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రతలో అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. పంచాయతీ కార్యధర్శి మాధవి, బిల్ కలెక్టర్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా "వెంకటేష్"

**రామచంద్రాపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**



వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా తిమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన నెల్లేపల్లి వెంకటేష్‌ను నియమిస్తూ వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా నియమించిన మాజీ ఎంఎల్‌ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి, ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి, స్థానిక వైసిపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి..!

**రామచంద్రాపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**



పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి అన్నారు. శనివారం చిట్టత్తూరు, పుల్లమ నాయుడు కండ్రిగ గ్రామాలలో పశు వైద్య కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 173 పశువులకు సాధారణ చికిత్సలు నిర్వహించి, నట్టల నివారణ, గోమారుల నివారణకు మందులు పిచికారి చేశారు. 55 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డ్వాక్టర్ జైకిషర్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ కిరణ్‌కుమార్, పశువైద్య సహాయకులు సోమశేఖర్, రాజశేఖర్, దామోదరం, బాలచంద్ర, తారకరామ, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై "శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు"

**చంద్రగిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**



శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం స్వామి వారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

## గౌతు లచ్చన్న గొప్ప సంఘసంస్కర్త...

**గౌడ సంఘం నాయకులు..**

**రేణిగుంట ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

రైతు, కార్మిక, దీన జన బాంధవుడు గౌతు లచ్చన్న దేశం గర్వించదగ్గ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు అని గౌడ ఈడిగ సంఘం నాయకులు అన్నారు. గౌతు లచ్చన్న వర్ధంతిని పురస్కరించుకొని రేణిగుంట అభయ క్షేత్రంలోని ప్రత్యేక ప్రతిభావంతులకు గౌడ ఈడిగ సంఘం నాయకులు వివిధ రకాల పదార్థాలతో మధ్యాహ్న భోజనాన్ని అందజేశారు. గౌతు లచ్చన్న వర్ధంతి వేడుకలు దైవ స్వరూపమైన ప్రత్యేక ప్రతిభావంతుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని నేతలు అన్నారు. ముందుగా గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గౌతు లచ్చన్న అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గౌతు లచ్చన్న ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం పదవులను కూడా లెక్కచేయని గొప్ప నిస్వార్థపరుడు అన్నారు. గాంధీజీతోపాటు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని స్వాతంత్ర సమరంలో జైలు పాలయ్యారన్నారు. స్వాతంత్రానంతరం తన ఎంపీ పదవిని త్యాగం చేసి తన గురువు ఆచార్య ఎన్జీ రంగాను ఉప ఎన్నికల్లో పోటీ చేయించి గెలిపించిన గొప్ప గురుభక్తి తత్పరునిగా అభివర్ణించారు. కార్యక్రమంలో గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ తుమ్మల చెంగయ్య గౌడ్, తిరుపతి జిల్లా గౌడసంఘం అధ్యక్షులు తిరకాల వెంకటమునిబాబుగౌడ్,అంతటి బాబు గౌడ్, యర్లపల్లి గిపి గౌడ్, చిరంజీవి గౌడ్, చిట్టెం శ్రీధర్ గౌడ్, అలగాని బాబు గౌడ్,రామారావు గౌడ్,జడపల్లి గోపాలకృష్ణ గౌడ్, దొరబాబు, అంతటి భాస్కర్ గౌడ్, మునిశేఖర్ గౌడ్, ఉదయగిరి హేమకుమార్ గౌడ్, దిండు పాటి కుమార్ స్వామి గౌడ్, లతోపాటు రేణిగుంట మండలం గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు. ఆర్జిటి 1. అన్నదానం చేస్తున్న గౌడ్ సంఘం నేతలు

## ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించండి

**రేణిగుంట ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ అన్నారు. రేణిగుంట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని బాలకృష్ణ నాయక్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. మందుల స్టాక్, రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం నందు చేపట్టిన స్వర్ణాంధ్రస్వచ్ఛఆంధ్ర లో పాల్గొని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తిరుపతి డివిజన్ ఇన్చార్జి అధికారి డాక్టర్ మురళీకృష్ణ, వైద్య ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ ఛత్ర ప్రకాష్, డాక్టర్ జుబేర్ అహ్మద్, లెప్రసీ అధికారి ముని సుబ్బరామిరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరూ కట్టుబడి ఉందాం...

**రేణిగుంట ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరూ కట్టుబడి ఉండాలని అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి ప్రజలకు పిలుపునిచ్చారు. రేణిగుంట పట్టణం బిస్మిల్లా నగర్ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయనే పంచాయతీ కార్మికులతో కలిసి పని చేశారు. ఈ సందర్భంగా రవి మనోహరాచారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల కాలుష్యం విపరీతంగా వృద్ధి చెందుతుందన్నారు. ప్లాస్టిక్ వల్ల దోమలు ప్రబలి అంటు రోగాలు వస్తాయన్నారు. ప్లాస్టిక్ తినడం వల్ల జంతువులు చనిపోతున్నాయన్నారు. ప్లాస్టిక్ వాడడంతో అనేక రకాల క్యాన్సర్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు తెలిపారు అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభు, గాజులమండ్యం ఎస్సై సుధాకర్, రేణిగుంట సర్పంచ్ నాగేశం, కార్యదర్శి మణి, పోలీసులు,పంచాయితీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి నూతన ట్రాన్స్ఫార్మర్

**పాకాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**

పాకాల మండలం పరిధిలో శనివారం నూతన ట్రాన్స్ఫార్మర్ తిరుపతి రూరల్ డివిజన్ పాకాల రూరల్ సెక్షన్‌లోని మద్దినాయనపల్లి ఎస్.ఎస్ వద్ద రూ. 1.09 కోటి తొమ్మిది లక్షల రూపాయల విలువైన అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ 5 ఎం.వి.ఏ శనివారం ఛార్జ్ చేయబడిందని విద్యుత్ అధికారులు తెలియజేశారు. ఈ ఒక కోటి తొమ్మిది లక్షల రూపాయల ట్రాన్స్ఫార్మర్ వలన మద్దినాయపల్లి చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలకు నాణ్యతతో కూడిన విద్యుత్తును అందించే ప్రయత్నం పూర్తయిందని తెలియజేశారు.ఈఈ రూరల్ తిరుపతి చిన్న రెడ్డప్ప రెడ్డి, ఈఈ ఎంఆర్‌టీ టీపీటీ రవి కుమార్, డీఈ పాకాల జీవన్ కుమార్ రెడ్డి, డీఈ ఎంఆర్‌టీ తిరుపతి నాగరాజు, ఏఈఈ రూరల్ పాకాల హరి ప్రసాద్, ఏఈ ఎంఆర్‌టీ పీటీపీ పూర్ణ, మోహన్, అనంతనేని భాలాజీ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ప్రమాదం

**- పంచాయతీలు, మున్సిపాల్టీల్లో ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు**

**- ఎమ్మెల్యేతో కలిసి ఈ-వేస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**



చిత్తూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ప్రమాదం ఏర్పడు తుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ నెల 3వ శనివారం ఈ-చెక్ థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ మెరుగైన పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ ప్రత్యేక లక్ష్యంగా ప్రభుత్వం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. క్షేత్ర స్థాయిలో నెల రోజుల పాటు ఎలక్ట్రానిక్ వేస్ట్ నిర్వహణలో భాగంగా ఈ-చెక్ కార్యక్రమంను అన్ని నగర, పురపాలక సంస్థల పరిధిలో, గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 5 వేల మెట్రిక్ టన్నుల ఈ-వేస్ట్ ఉత్పత్తి అవుతుందని అంచాన వుందన్నారు. వీటిని సరైన పద్ధతిలో రీ-సైక్లింగ్ చేయకపోవడం వల్ల సల్ఫర్, ఇతర ప్రమాదకర మూలకాలు భూమి, వాతావరణంలో కలుస్తోందన్నారు. ఈ-వేస్ట్ పరికరాలు నియంత్రించడంలో భాగంగా రానున్న నెల రోజుల పాటు క్షేత్ర స్థాయిలో చేపట్టనున్న ఈ-చెక్ కార్యక్రమంలో ప్రజలు పూర్తి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తమ గృహాలు, దుకాణాల్లోని వృధాగా వున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను గ్రామ పంచాయతీలు, నగరపాలక సంస్థల పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో అప్పగించాలన్నారు. ఇలా సేకరించిన ఈ-వ్యర్థాలను ప్రైవేటు వెండర్స్ ద్వారా హానికరం కాని రీతిలో రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం మంచి నిర్ణయం అన్నారు. మంచి పనులు చేస్తున్న ప్రభుత్వానికి అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. రానున్న నెల రోజుల పాటు చేపట్టనున్న ఈ-చెక్ కార్యక్రమాల్లో ప్రజలు తమ వద్ద వున్న పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను సచివాలయాల్లో అందించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు సహకరించి కాలుష్యం లేని చిత్తూరు నగరంగా మార్చడానికి అధికారులు, ప్రజలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో చేపట్టిన ఈ-చెక్ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగంను నిషేధించాలని పిలుపునిచ్చారు. జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, నగర పాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వేసవి తాపం..దూరం..కొబ్బరిబోండాలతో ఉపశమనం

**-ప్రకృతి ప్రసాదించిన వరాలను తీసుకుందాం**



శ్రీకాళహస్తి/తొట్టంబేడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త వేసవి వచ్చిందంటే చాలు బయటకు వెళ్లాలంటే భయం.. భయం.. ఈ ఏప్రిల్ నెలలోనే శ్రీకాళహస్తిలో 44డిగ్రీలు, తిరుపతిలో 45డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఈఎండల్లో బయటకు వెళ్లరాదని నిర్ణయించుకున్నా కొన్ని అవసరాల దృష్ట్యా మనం వెళ్లక తప్పదు. ఈసమయంలో దాహం కోసం గొంతెండుతుంది. దీంతో మన పరిసరాల్లో లభ్యమయ్యే చల్లని పానీయాలను సేవించి, సేదతీరాలను కుంటాము. అనుకున్నదేతడవుగా కొబ్బరిబోండాలు, పుచ్చకాయలతో పాటు తాటిముంజెలు కొనడానికి ప్రయత్నిస్తాం. ఈ వేసవిలో కొబ్బరిబోండాలకు గిరాకీఎకు 2వ. ఎందుకంటే ప్రకృతి ప్రసాదించిన వరాల్లో ఇది ఒకటి. పల్లెల్లో కొబ్బరిబోండాలను రూ.20లకు కొనుగోలుచేసి పట్టణాల్లో నేడు రూ.40 నుంచి రూ.45ల వరకు విక్రయిస్తున్నారు. కొబ్బరిబోండాల ధర ఎక్కువగా ఉండడంతో సామాన్యులు ఎక్కువగా తాటిముంజెలపై దృష్టిసారిస్తు న్నారు. ఇవి గతంలో ఎక్కడపడితే అక్కడ దొరికేవి. వీటిని టోకుగా కొని చిన్నచిన్న వ్యాపారులు రహదారుల పక్కన అమ్మకాలు సాగిస్తున్నారు. ఒక్కో ముంజ నేడు రూ.5లు పలుకుతోంది. ఇక పుచ్చకాయలు కూడా ఇంతే మరి. పట్టణాల్లోని రోడ్లపై ముఖ్యకూడళ్లలో లారీల కొద్దీ కనిపిస్తుంటాయి. వీటిల్లో చిన్నసైజు కాయలు రూ.60, పెద్దసైజుకాయలు రూ.120 వరకు ధర పలుకుతున్నాయి. వీటితో పాటు దోసకాయలు(సిడ్డోటా) ఈవేసవిలో విరివిగా దొరుకుతాయి.

**బహుళ ప్రయోజనకారి కొబ్బరి..!**

వేసవికాలంలో ప్రకృతి ప్రసాదించిన బహుళ ప్రయోజనకారి కొబ్బరిబోండాలు. సహజమైన, ఆరోగ్యకరమైన పానీయం కొబ్బరినీళ్లు. మార్కెట్లులో లభ్యమయ్యే కృత్రిమ శీతలపానీయాలకన్నా ఎన్నోరెట్లు మేలైనది. ఈనీరు సేవించడ ఎంతో ఉత్తమమంటారు వైద్యులు. ఈకొబ్బరినీళ్లలో కాల్షియం, ఇనుము, కొవ్వు పదార్థాలతో పాటు ముఖ్యమైన విటమిన్-సి, 340కేలరీల శక్తి ఉన్నాయి. ఈఎండలకు తట్టుకోలేక వడదెబ్బ బారిన పడే వారు ముఖ్యంగా ఈకొబ్బరి నీరును తాగడం ద్వారా త్వరగా కోలుకుంటారు. వేసవిలో పసిపిల్లలకు స్పూన్‌తో కొద్దికొద్దిగా కొబ్బరినీరుతాగిస్తే వారిలో ఉత్సాహం వస్తుంది. ఈనీరు శరీరంలోని వేడిని తగ్గించి ఎంతో చల్లదనాన్ని ఇస్తుంది. కొబ్బరినీటిలో ఖనిజలవణాలు అధికంగా ఉండడంతో పాటు కామెర్లు, మూత్రపిండాలుకు సంబందించిన వ్యాధులను తగ్గించడంతో పాటు రక్తవృద్ధి కల్గిస్తుంది. బహీనంగా ఉన్నవారు, రోగాల బారిన పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారు కొబ్బరినీరు సేవించినా, ఆనీటితో ముఖం శుభ్రపరచుకుంటే మొటిమలు, మచ్చలు క్రమగా తగ్గుతాయి. కొబ్బరినీటిలోఇన్నిమంచి సుగుణాలు ఉండడంతో ఇది అందరికీ బహుళ ప్రయోజకారిగా ప్రసిద్ధి పొందింది.

**నోరూరించే పుచ్చకాయతో లాభాలు..!**

మండువేసవిలో పుచ్చకాయ తింటే శరీరమంతా ఎంత చల్లగా మారుతుందంటే ఎసి గదిలో ఉన్నంత అనుభూతిని పొందినంత. దాహార్తిని తీర్చడమే కాకుండా అధిక రక్తపోటును నివారించి..గుండెదడ, పైల్స్ వ్యాధితో బాధపడుతున్న వారికి ఈపుచ్చకాయ దివ్యౌషధంగా పనిచేస్తుందని వైద్యులు సలహాలు ఇస్తుంటారు. వందగ్రాముల పుచ్చకాయ గుజ్జులో నుంచి 30కేలరీల శక్తి లభించడంతో పాటు 95.2శాతం నీరు,ప్రొటీన్లు 0.3గ్రాములు, కొవ్వుపదార్థాలు 0.2గ్రాములు, పీచుపదార్థాలు 0.4 గ్రాములు, కెరోటిన్-169 మై క్రోగ్రాములు, సివిటమిన్-26మి.గ్రా, కాల్షియం-32మి.గ్రా, ఫాస్పరస్-14మి.గ్రా, ఇనుము-1.4మి.గ్రా, సోడియం-104.6మి.గ్రా, పొటాషియం-341మి.గ్రా, శక్తి-17 కిలో కేలరీలు ఉంటాయి. ప్రకృతిలో లభ్యమయ్యేవివిధ రకాల పండ్ల కన్నా ఈపుచ్చకాయలో అధిక శాతం నీరు ఉంటుంది.



# తిరుమలలో టిటిడీ ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు

తిరుమలలో ఒక్కసారిగా రద్దీ పెరగడంతో సర్వదర్శనం క్యూ లైన్లను తనిఖీ చేసిన ఛైర్మన్, నారాయణగిరి షెడ్లు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 2లోని కంపార్టుమెంట్లలో పరిస్థితులను పరిశీలించిన ఛైర్మన్.

-ప్రభాతవార్త, తిరుమల

# బడి ఈడు పిల్లలు ప్రభుత్వా బడిలోనే చేరాలి : ఎంపిడిఓ రమేష్‌బాబు



పుత్తూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : బడి ఈడు పిల్లలంతా ప్రభుత్వ బడుల్లోనే చేరాలని ఎంపిడిఓ రమేష్ బాబు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమి కోన్నత పాఠశాలల హెచ్ఎంలకు, అంగన్వాడి సూపర్‌వైజర్లకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన మోడల్ స్కూల్స్, బేసిక్ ప్రైమరీ స్కూల్స్, ఫౌండేషన్ స్కూల్స్‌లో బడి ఈడు పిల్లలను చేర్చి, ప్రభుత్వ బడుల బలోపేతానికి అందరూ కృషి చేయాలని తెలిపారు. అలాగే ప్రైవేటు స్కూళ్లలో చదివే పిల్లలు సైతం ప్రభుత్వ బడుల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో శిక్షణ పొందిదిన ఉపాధ్యాయులు న్నారని, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, పిల్లలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని వివరించారు. ఎంఇఓ తిరుమలరాజు మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ స్కూల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు వుంటారని, 1 నుంచి 5వ తరగతి వరకూ 5గురు ఉపాధ్యాయులు వుంటూ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని వివరించారు. ఎంపిఎస్ పాఠశాలల ద్వారా విద్యార్థు లకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని తెలిపారు. సమావేశంలో రెండో ఎంఇఓ బాలసుబ్రమణ్యం, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు గీతాంజలి, సంధ్య, వాణి తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ భారత్




విజయపురం,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మండలంలో మూడో శనివారాన్ని పురస్కరించుకుని వాడవాడలా స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని విజయపురంలో తహసీల్దార్ కిరణ్, డీటీ అశోక్, వైద్యకేంద్రం ఆవరణలో వైద్యాధికారిణి విష్ణుప్రియ, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో డీ కంపోస్ చేయాలని తహసీల్దార్ తెలిపారు. శ్రీహరిపురం ఉన్నత పాఠశాలలో, ఇళ్ళత్తూరులో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు, టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించండి



బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రత పాటించి వ్యక్తిగత పరిశుభ్రతను బాధ్యతగా తీసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్‌రాజు తెలిపారు. శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో, పల్లమాల హైస్కూలులో ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎంఈవోలు రవీంద్రనాథ్, సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, బీసీ బాలుర సంక్షేమ అధికారి పురవీధుల్లో పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం పీల్చే గాలి నుంచి, తినే ఆహారం వరకు పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడం వలన కలుషితం అవుతుందని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో త్రివిక్రమరావు, విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, సుబ్రహ్మణ్యం, వైద్యాధికారి విద్యాసాగర్, సెక్రటరీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములవ్వాలి




పుత్తూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : పరిసరాల పరిశుభ్రతను పాటించడంలో ప్రజలంతా భాగస్వాముల వ్వాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించి అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పారేయకూడదని తెలిపారు. అనంతరం పట్టణంలో అధ్యాపకులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కె.శ్రీనివాసులు, వి.బాబూరావు, వైస్ ప్రిన్సిపల్ వి.వీరయ్య, అధ్యాపకులు డాక్టర్ పి.సుజన, డాక్టర్ సి.వెంకటకృష్ణయ్య, డాక్టర్ ఎ.దేవకి, డాక్టర్ వి.వాసవి, ఆర్జా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా

**- జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు - కుప్పం సంఘటనలో రౌడీ షీటర్ అరెస్ట్..**

**గంజాయి సాగు అరికట్టేలా చర్యలు !!**



కుప్పం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : రౌడీషీటర్ల కదలికలపై పోలీసు యంత్రాంగం ప్రత్యేక నిఘా ఉంచుతుందని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు. శనివారం స్థానిక డిఎస్పీ కార్యాల యంలో ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. కుప్పంలో మెకానిక్ మహబూబ్ బాషా మృతికి కారకుడైన రౌడీషీటర్ రెమోను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రౌడీషీటర్ రెమోపై ఎక్సైజ్, ఇతర కేసులు నమోదై ఉన్నాయన్నారు. జిల్లాలో గంజాయి సాగుపై చేపట్టిన స్పెషల్ డ్రైవ్ మంచి ఫలితాలు ఇచ్చిందన్నారు. గంజాయి సాగు జిల్లాలో తగ్గిందన్నారు. పూర్తిగా గంజాయిని అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అక్రమ మద్య ం విక్రయాలు, బెల్ట్‌షాపుల నిర్వహణపై సైతం ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఎస్పీ పార్థసారథి పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ మణికంఠ చందోలు డిఎస్పీతో పాటు అర్బన్,రూరల్ సిఐలు శంకరయ్య, మల్లేష్ యాదవ్, ఎక్సైజ్ సిఐ నాగరాజలతో వివిధ కేసుల గురించి చర్చించారు.

# పరిశ్రమలకు మా భూములు ఇవ్వం...

**శ్రీసిటీ రైతులు తహసీల్దార్ రాజశేఖర్‌కి విన్నపం**



సత్యవేడు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: సత్యవేడు మండలంలోని ఇరుగుళం, కొల్లడం, పెద్దఈటిపాకం, రాళ్ళకుప్పం గ్రామాల్లో ఏపీఐఐసీ ద్వారా భూములు సేకరించడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబరు 39 ఉత్తర్వును రద్దు చేయాలని సంబంధిత రైతులు పలువురు ఇన్‌చార్జి తహసీల్దార్ రాజశేఖర్‌కి వినతిపత్రం అందజేశారు. శనివారం దాదాపు 45 మంది రైతులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌ని కలసి పలు అంశాలపై చర్చ జరిగినట్టు రైతులు తెలియజేశారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి, సుశీల్, ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలు తెలుసుకోకుండా భూసేకరణకు ప్రభుత్వం పేనుకోవడం సమంజసం కాదన్నారు. ఏకంగా 2583 ఎకరాలను సేకరించడానికి ప్రభుత్వం 39 జీవోను ఇవ్వడం రైతులను అన్యాయం చేయడమేనన్నారు. మా ప్రాతంలో చెరువుల కింద సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములు అన్నారు. పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ ఇక్కడ రైతులు బతుకు జీవనం కొనసాగిస్తున్నట్టు వారు గుర్తు చేశారు. రెండు పంటలు పండే భూములను తీసుకోవద్దని భూ సేకరణ చట్టంలో ఉందన్నారు. పైగా 2006లో ఆర్థిక మండలి ఏర్పాటు సమయంలో చేపట్టిన భూసేకరణలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రైతులు హో కోర్టును ఆశ్రయించడంతో భూ సేకరణ నుంచి మా గ్రామాలను తప్పించారన్నారు. అనంతరం భూముల రిజిస్ట్రేషన్‌పై ఉన్న నిషేధాన్ని ఎత్తి వేయాల్సిందిగా పలుమార్లు కలెక్టర్‌ని కలసి వినతులు సమర్పించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. ప్రత్యేక ఆర్థిక మండల కోసం అప్పట్లో సేకరించిన 7246 ఎకరాల్లో ఇప్పటికి ఇంకా రెండు వేల ఎకరాలు ఖాళీగా ఉన్నట్టు వారు పేర్కొన్నారు. 100 కంపెనీల ఏర్పాటుకు అవసరమైన భూములు అందుబాటులో ఉండగా మళ్లీ భూసేకరణ చేపట్టిరైతులు వద్ద నుంచి భూములు తీసుకోవాలనుకోవడం సబబు కాదన్నారు. అప్పట్లో భూములు ఇచ్చిన రైతులు మరోచోట భూములు కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గత దశాబ్దంగా ఈ ప్రాంతంలో భూముల రేట్లు విపరీతంగా తదనంతరం రైతులు సూళ్లూరుపేటకు వెళ్లి ఇదే అంశంపై ఆర్డీవో కిరణ్మయికి వినతి సమర్పించారు. అయితే దీనిపై భూ సేకరణపై రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఇటు ఆర్డీవో, అటు తహసీల్దార్ స్పష్టం చేశారని పేర్కొన్నారు.

**29న జడ్పీ సర్వసభ్య సమావేశం**

చిత్తూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ సమావేశభవనంలో ఈ నెల 29వ తేదీ ఉదయం 10.30 గంటలకు జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన జరుగుతుందని జడ్పీ సిఇఓ రవికుమార్ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో చర్చించడానికి జడ్పీ పాలకవర్గం ఆరు అంశాలతో అజెండా సిద్ధం చేసిందని ఈ సమావేశానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని జడ్పీటిసీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కావాలని ఆయన కోరారు. అలాగే ఈ సమావేశానికి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల జిల్లా అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

# కలెక్టరేట్‌లో ఇ-వ్యర్థాల సేకరణ

**- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్**



చిత్తూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలోని కార్యాలయాల నుండి ఇ-వ్యర్థాలను సేకరించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు విజయలక్ష్మి, అనుపమలు, వివిధ సెక్షన్ల పర్యవేక్షకులు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మోహన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహణలో భాగంగా జిల్లా సచివాలయ ప్రాంగణంలోని జ్యోతిరావుపూలే భవన్, వివేకానంద భవన్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లలో వున్న కార్యాలయాల్లోని ఇ-వ్యర్థాలను సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిఆర్ఓ మోహన్‌కుమార్ సిబ్బందితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ కులశేఖర్, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు పలమనేరులో... ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రతి సోమవారం కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఈ సోమవారం పలమనేరు ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తనతో పాటు జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి పాల్గొని ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారన్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక యధావిధిగా జరుగుతుందని ఈ కార్యక్రమానికి సైతం ప్రజలు హాజరై సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందించి సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు.

# కోర్టుకెళితే... ఎంత కాలమైనా కొనసాగించవచ్చు!

**స్టాండింగ్ కౌన్సిల్ ఉదాసీనత... మున్సిపాలిటి ఆదాయాలకు గండి శిధిలమౌతున్న భవనాలు**




శ్రీకాళహస్తి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మున్సిపాలిటికి సంబంధించిన భవనాలను లీజుకు తీసుకొని కాలం పూర్తి అయిన తరువాత ఏదో ఒక నెపంతో కోర్టును ఆశ్రయిస్తే ఏళ్ళ తరబడి కొనసాగవచ్చుననే ధీమాలో లీజుదారులున్నారు.ఈనేపథ్యంలో పలు కేసులు పెండింగ్‌లో ఉండగా స్టాండింగ్ కౌన్సిల్ ఉదాసీన వైఖరితో కేసులు పరిష్కరించబడక పోవటంతో భవనాలు శిధిలావస్తకు చేరుకుంటున్నాయి.ఏటా నిర్వహిం చాల్సిన వేలం పాటలు నిర్వహించకపోవటంతో మున్సిపల్ ఆదాయాలు పెరగటం లేదు. ఈ నేపథ్యంలో పట్టణంలోని నడిబొడ్డులో గల భవనాల పరిస్థితి దయనీయంగా మారింది.

**మూతపడ్డ మున్సిపల్ అతిథి గృహం:**

శ్రీకాళహస్తి మున్సిపాలిటికి ప్రధాన ఆదాయ మార్గాలను సంపాదించే ఆదాయ వనరులు కోర్టు వివాదాల్లో నలుగుతూ మున్సిపాలిటి ఆదాయాలకు గండి పడుతుంది. ఈ నేపథ్యంలో కొన్ని ఉదాహరణలు.పట్టణ నడిబొడ్డులోని తేరువీధిలో తేరు పక్కన మున్సిపల్ అతిది గృహం కం షాపు ఉంది. ఈ భవనాన్ని మూడేళ్ళ క్రితం అప్పటి రాజకీయ నాయకుల అండతో ఓ మాజీ కౌన్సిలర్ బినామి పేరుతో లీజుకు తీసుకున్నారు. వైకాపా పాలనలో పని చేసిన ఓ ఉద్యోగి రికార్డుల్లో 2024 కు బదులు 2025 అని నమోదు చేసారు.దాంతో సమస్య మొదలైంది.దాంతో ఈ భవనం మూత పడింది. అయితే ఈ భవనాన్ని లీజుకు తీసుకున్న కాంట్రాక్టర్ మరో వ్యాపారికి సబ్‌లీజుకు ఇచ్చారు. ఇప్పుడు ఆ సబ్‌లీజు దారుడు కూడా ఇబ్బంది పడుతున్నారు. రికార్డుల ప్రకారం డిసెంబర్ 2024కు పూర్తి కావాలి. కానీ ఓ ఉద్యోగి తప్పిదంతో సమస్యగా మారింది. అంతేకాక మున్సిపాలిటి ఈ భవనాలకు జూన్ నుంచి తాళాలు తగిలించి ఉన్నారు. అయితే తాళాలు తగిలించిన కాలానికి కూడా బాడుగను చెల్లించాలనటంతో లీజుదారుడు కోర్టుకు వెళ్ళటంతో సమస్య జటిలమైంది. డిసెంబర్ 2024కు లీజు గడువు పూర్తి అయ్యిందంటున్న మున్సిపల్ అధికారులు ఎందుకు మళ్ళీ టెండర్ పెట్టలేదన్నది చర్చనీయాంశంగా మారింది. అదేమంటే 'కోర్టు బూచి' చూపుతున్నారు. కాగా సంతమైదానంలో సుమారు 12 సంవత్స రాలుగా ఓ సమస్య నలుగుతుంది. 2004లో ఓ కళాశాలకు సంతమైదానంలోని అంతకు మునుపు మార్కెట్‌గా నిర్వహించిన గదులను లీజుకు తీసుకున్నారు.ఇక్కడ ఆయన పక్కా కట్టడాలు నిర్మించారు.ఈ భవనాలను ఖాళీ చేయమంటే ఆ లీజు దారుడు తాను సుమారు 25లక్షలు వెచ్చించి భవనాలు నిర్మించాను నా సొమ్ములు తిరిగి ఇస్తేనేను ఖాళీ చేస్తామనటంతో సమస్య కోర్టు గట్టెక్కింది. దాంతో ఏళ్ళ తరబడి సమస్య పరిష్కరించబడక నానుతుంది. ప్రస్తుతం కొత్తగా కూరగాయల మార్కెట్ వివాదం కోర్టు గట్టెక్కింది. ముగ్గురు స్టాండింగ్ కౌన్సిల్ అధికారులు మారిన కోర్టుల్లో వేసిన స్టే ఆర్డర్లను వెకేట్ చేయించుకోలేని దుస్థితిలోమున్సిపల్ అధికారులున్నారు.

**కమిషనర్ వివరణ:**

ఈ సమస్యకు సంబంధించి ప్రభాతవార్తక మిషనర్ బి.యస్.గిరి కుమార్‌ను వివరణ కోరగా కోర్టు వివాదాల్లో ఉంటే మేమేమి చేయగలం. అప్పటికి తాను స్టాండింగ్ కౌన్సిల్‌తో చర్చించాము.త్వరలో తానే స్టాండింగ్ కౌన్సిల్‌తో చర్చిస్తామన్నారు.

# సదుం తహసిల్దారు కార్యాలయంపై ఏసిబి పంజా

## రూ.75 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసిల్దారు హుస్సేన్, విఆర్ఓ మహబూబ్‌భాషాలు
## - పట్టాదారు పాసు పుస్తకంలో మార్పుల కోసం 2024 నుండి ప్రదిక్షిణలు చేస్తున్నరైతు

చిత్తూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లా సదుం మండల తహసిల్దారు కార్యాలయంపై శనివారం అవినీతి నిరోధక శాఖ అధికారులు పంజా విసిరారు. ఓ రైతు నుండి సదుం ఇన్‌ఛార్జ్ తహసిల్దారు హుస్సేన్, అమ్మవారిపల్లి విఆర్ఓ మహబూబ్ భాషాలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. వీరిని తహసిల్దారు కార్యాలయంలోనే అవినీతి నిరోధకశాఖ అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ నిర్వహిస్తున్నారు. ఎసిబి అడిషన్ ఎస్పీ విమకుమారి ఆదేశాల మేరకు ఎసిబి డిఎస్పీ జెస్సీ ప్రశాంతి, ఇన్స్‌పెక్టర్లు మల్లికార్జున, నరసింహరావు, విద్యాసాగర్, వెంకటరమణలకు తహసిల్దారు కార్యాలయంలో అవినీతి జరుగుతుందని పక్కా సమాచారం అందడంతో వ్యూహాత్మకంగా వీరు సదుం తహసిల్దారు కార్యాలయంకు చేరుకున్నారు. అమ్మవారిపల్లి గ్రామంకు చెందిన షఫీవుల్లా అనే రైతు తన పూర్వీకుల నుండి వచ్చిన 5.60 ఎకరాల విస్తీర్ణం భూమి సర్వేనెంబర్‌ను ఇతర సర్వే నెంబర్‌లో వున్న 27 సెంట్ల భూమిని కలిపి మొత్తం ఆసైన్ భూమిగా మార్చివేశారు. తమ పూర్వీకుల నుండి తనకు సంక్రమించిన భూమిని అసైన్డ్ భూమిగా ఎలా మార్చుతారని పాసు పుస్తకాల్లో ఆసైన్డ్‌భూమి స్థానంలో పట్టా భూమిగా మార్పు చేయాలని రైతు షఫీఉల్లా తహసిల్దారు కార్యాలయం చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్నాడు. 2024 సంవత్సరం నుండి రైతు షఫీఉల్లా తహసిల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రస్తుత డిప్యూటీ తహసిల్దారు, ఇన్‌ఛార్జ్ తహసిల్దారు హుస్సేన్, అమ్మవారిపల్లి విఆర్ఓ మహబూబ్‌భాషాలు తమకు 1.50 లక్షల రూపాయలు లంచంగా ఇస్తే అసైన్డ్ ల్యాండ్‌గా వున్న భూమిని పట్టా ల్యాండ్‌గా మార్పు చేస్తామని రైతు షఫీఉల్లాకు స్పష్టం చేశారు. షఫీఉల్లా పలుమార్లు తాను అంత పెద్ద మొత్తం ఇచ్చుకోలేనని బ్రతిమాలడంతో చివరికి ఇన్‌ఛార్జ్ తహసిల్దారు హుస్సేన్, విఆర్ఓ మహబూబ్‌భాషాలు రైతు షఫీఉల్లా నుండి 75 వేలు లంచంగా తీసుకోవడానికి అంగీకరించారు. ఈ మేరకు తన పట్టా భూములను మళ్ళీ తన పేరిట రికార్డుల్లో మార్పు చేసుకోవడానికి రెవెన్యూ అధికారులు ఇంత పెద్ద మొత్తం లంచం అడుగడంతో జీర్ణించుకోలేకపోయిన షఫీఉల్లా ఈ విషయంను అవినీతి నిరోధకశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు శనివారం రంగంలోకి దిగిన అవినీతి నిరోధకశాఖ అధికారులు రైతు షఫీఉల్లా ఇన్‌ఛార్జ్ తహసిల్దారు, విఆర్ఓలకు లంచం ఇస్తున్న సమయంలో కార్యాలయంపై దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు ఇన్‌ఛార్జ్ తహసిల్దారు హుస్సేన్, విఆర్ఓ మహబూబ్ భాషాలను తహసిల్దారు కార్యాలయంలో సుదీర్ఘంగా విచారించి నెల్లూరు ఎసిబి కోర్టుకు తరలించడానికి సిద్ధం అయ్యారు. అవినీతికి సంబంధించి ఎదైనా సమాచారం అందించదలిస్తే ఎసిబి అడిషనల్ ఎస్పీ విమలకుమారి 9440441130 నెంబర్‌కు లేదా ఎసిబి డిఎస్పీ జెస్సీ ప్రశాంతి 9440441630 నెంబర్లకు సమాచారం అందించాలని డిఎస్పీ జెస్సీ ప్రశాంతి కోరారు.

# గేదెలను ఢీకొని పట్టాలు తప్పిన గూడ్స్

## - ఆగిన రైళ్ల రాకపోకలు



బాలాయపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండలంలోని వెందోడు రైల్వేస్టేషన్ పరిధిలోని జయంపు పిగిలాం కొత్తపాలెం గ్రామం వద్ద గూడ్స్ రైలుపట్టాలు తప్పింది. రైల్వే ట్రాక్ పై పది గేదలు వరకు అడ్డం రావడంతో వాటిని ఢీకొని పట్టాలు తప్పింది. తిరుపతి నుండి విజయవాడ వైపు వెళ్తున్న గూడ్స్ రైలుకు గేదెల అడ్డం రావడంతో ఒక చక్రం పట్టాల కింద దిగింది. తెల్లవారుజామున ఈ ఘటన జరిగినట్లు రైల్వే అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో గంటల పాటు రైళ్ల రాకపోకలునిలిచి పోయాయి. రేణిగుంట నుండి హుటాహుటిన క్రేన్‌ను తీసుకొచ్చి గూడ్స్ బోగిని పట్టాపై పెట్టి పంపి వేశారు. గంటసేపటికి వెంకటగిరి గూడూరు మార్గంలో రైళ్ల రాకపోకలు యధావిధిగా జరిగాయి.

# స్వచ్ఛ పోలీసుస్టేషన్‌లు



స్వచ్ఛాంధ్ర,స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం తిరుమలలో పోలీసు కాంప్లెక్స్‌ను శుభ్రం చేశారు. తిరుమల అదనపు ఎస్పీ కార్యాలయంలో చెత్తను, దుమ్మును తొలగించారు.

ప్రభాతవార్త-తిరుమల


















# సంస్థాగతంగా పార్టీ బలోపేతమే ముందున్న లక్ష్యం

## -ప్రతి డివిజన్‌కు కుటుంబసాధికార సారధులు
## -సియుబి కమిటీలతోనే పార్టీ బలోపేతం
## -టిడిపి పరిశీలకుడు చిట్టిబాబు,ఇన్‌ఛార్జి సుగుణమ్మ





తిరుపతి,ఏప్రిల్ 19ప్రభాతవార్త:

గత ఎన్నికల్లో కూటమి పార్టీల ఒప్పందంలో భాగంగా జనసేనపార్టీ ఎమ్మెల్యేకి 60వేల ఓట్ల మెజార్టీరావడం వెనుక టిడిపి నేతలు,కార్యకర్తల కష్టం ఉందని తిరుపతి నియోజకవర్గ పరిశీలకుడు చిట్టిబాబునాయుడు, ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ అన్నారు. ఇదే స్ఫూర్తితో తెలుగుదేశం కుటుం బసభ్యులంతా పార్టీని ఇంకా బలోపేతం చేసుకునేందుకు సంస్థాగతంగా కూడా కలసి నడవాలని ఆయన కోరారు. త్వరలో పార్టీ సంస్థాగత ఎన్నికలకు సిద్ధమవ్వాల్సిన విషయాలపై పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి చర్చించేందుకు శనివారం మధ్యాహ్నం ఓ హోటల్‌లో సమావేశమయ్యారు. ఇన్‌ఛార్జి సుగుణమ్మ, పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహయాదవ్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, రాష్ట్రపార్టీ కార్యదర్శులు, సీనియర్ నేతలు సూరాసుధాకర్‌రెడ్డి, వి.పుష్పావతియాదవ్, మబ్బుదేవనారాయణరెడ్డి, బుల్లెట్‌రమణ, శ్రీధర్‌వర్మ, దంపూరి భాస్కర్‌యాదవ్, వట్టికుంట చిన్నబాబు(శంకరనారాయణ),డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, ఊట్లసురేంద్రనాయుడు, కంకణాల రజినీకాంత్‌నాయుడు, కృష్ణయాదవ్, ఆనంద్‌బాబూయాదవ్, విజయకుమార్, కుమారమ్మ ,కరాటేచంద్ర, రుద్రకోటి సదాశివం, అన్నా అనిత, ఊకా విజయకుమార్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, పులిగోరుమురళి, మునిశేఖర్‌రాయల్, హేమంత్‌రాయల్, విజయలక్ష్మి తదితరులు 60క్లస్టర్‌లకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తిరుపతిలో టిడిపిని బలోపేతం చేయడానికి అందరూ కలసికట్టుగా ఉండాలన్నారు. 52 వార్డులు 274బూత్‌లు ఉన్నాయన్నారు. ఈ కమిటీని సియుబి ఏర్పాటు చేసుకోవాలన్నారు. పార్టీకోసం కష్టపడిపనిచేసేవారికి గుర్తింపు ఉంటుందని, వారికి పదవులు కట్టబెడతామన్నారు. పార్టీలో కుటుంబ సాధికార సారథులు నియోజకవర్గంలో 60మందికి ఇద్దరిని నియమించడం జరుగుతుందన్నారు. తిరుపతిలో 75శాతం కెఎస్‌ఎస్‌లు నియామకం పూర్తయిందని ,రాష్ట్రంలోనే జోన్ 4లో మొదటిస్థానంలో ఉన్నామని తెలిపారు. సంస్థాగత ఎన్నికల్లో పదవులు కాదని,పార్టీకోసం పనిచేయడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ సారి పార్టీకోసం ,పార్టీతోనే ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ సమావేశానికి ముందు ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూజలు చేశారు.









# వ్యర్థాలు,చెత్త రోడ్లపై విసరొద్దు

## స్వచ్ఛ తిరుమలకు సహకరించండి -టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి





తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:

పుణ్యక్షేత్రం తిరుమలను మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పిలుపునిచ్చారు. భక్తులు తిరుమలలో, తిరుపతికి తిరుగుప్రయాణంలో ఘాట్‌రోడ్లలో చెత్త విసరడం, వ్యర్థాలు, ఇతరత్రా వినియోగంలోలేని వస్తువులను విసరడం మానుకోవాలని ఆయన కోరారు. రోడ్లపై చెత్తవిసరకుండా డస్ట్‌బిన్‌లు ఏర్పాటుచేస్తామన్నారు . రాష్ట్రప్రభుత్వం స్వచ్ఛాంధ్ర,స్వచ్ఛ తిరుమల మూడవ శనివారం కార్యక్రమం చేపట్టారు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటి ఘాట్‌రోడ్డు, నడకమార్గాలను టిటిడి అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో కలసి అదనపు ఇఒ చౌదరి శుభ్రం చేశారు. అంతకుముందు స్వచ్ఛతిరుమలకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

# తిరుపతిలో అందుబాటులోకి అప్రిలియా టుయోనో



తిరుపతి విద్య ఏప్రిల్ 16 ప్రభాత వార్త

కొత్త అప్రిలియా టుయోనో ను తిరుపతిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరించారు.తిరుపతి లోని నికిమోటార్స్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అప్రీలియా టుయోనో 457, వెస్పా కాలా టెక్ లను తిరుపతి జిల్లా రవాణా అధికారి మురళీ మోహన్ విడుదల చేశారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పియాజియో రీజినల్ మేనేజర్ క్రాంతి కుమార్, డీలర్ నాగభూషణ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా డొమెస్టిక్ 2డబ్ల్యూ బిజినెస్ పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశి మాట్లాడుతూ అప్రిలియా ఆర్ ఎస్ 457 ను మేము విడుదల చేసిన ఒక సంవత్సరం తర్వాత,తిరుపతిలో అప్రిలియా టుయోనో 457 ను విడుదల చేయటం పట్ల సంతోషంగా ఉన్నాము అని అన్నారు. మా అప్రిలియా స్కూటర్లు, మోటర్‌సైకిళ్లకు తిరుపతిలో లభించిన స్పందనలాగానే టుయోనో 457 తిరుపతిలో బైకర్ల ఆదరణ పొందుతుందని ఆశిస్తున్నాము అన్నారు.

# అబాకస్ విద్యతో గణిత సమస్యలకు చెక్

## -ఆర్కే అబాకస్ వేసవి శిక్షణా తరగతుల గోడ పత్రిక ఆవిష్కరణ

తిరుపతిరూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

అబాకస్ విద్యతో గణిత సమస్యలను సులభతరంగా పరిష్కరించవచ్చునని ఆర్కే అబాకస్ సంస్థ చైర్మెన్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆర్కే అబాకస్ వేసవి శిక్షణా తరగతుల గోడ పత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవల్లో విద్యార్థులు అబాకస్ విద్యను అభ్యసించి, గణితంలో పట్టు సాధించాలని సూచించారు. సైనిక్, నవోదయ వంటి కాంపిటీషన్ పరీక్షల్లో నెగ్గాలన్న అబాకస్ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. మానవ దేహానికి ఆహారం ఎంత అవసరమో...మన మేథోశక్తికి అబాకస్ విద్య కూడా అవసరమని తెలిపారు. వివరాలకు 9989500074నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి, రఘు నారాయణరావు, రవీందర్‌రెడ్డి, ఆర్కే విమలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# గూడూరు డివిజన్

## సింగిల్ నంబర్లు ఆడుతున్న 8 మంది అరెస్ట్ : సిఐ

వెంకటగిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : పట్టణంలో సింగిల్ నెంబర్లు ఆట ఆడుతున్న ఇదే మందిని అరెస్ట్ చేసి 26,200 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఏవి రమణ తెలిపారు. శ్రీనివాసులు, నాగేశ్వరరావు, బషీర్, బాబు సాహెబ్, మస్తాను, సుబ్రహ్మణ్యం అనే వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎస్సై సుబ్బారావు వీరిని అరెస్ట్ చేసినట్లు వివరించారు. సింగిల్ నెంబర్ ఆడే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా రోటేరియన్ పాల్ హారీస్ జయంతి వేడుకలు




గూడూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎ ఎ ఆర్ రోటరీ భవనంలో రోటరీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు స్వర్గీయ రోటేరియన్ పాల్ హారీస్ 157వ జయంతి వేడుకలు నిర్వహించారు. రోటేరియన్స్ అందరూ వారికి అంజలి ఘటించి, కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తదుపరి గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రికి రోటేరియన్ వజ్రాల శివరామిరెడ్డి గారి దాతృత్వం తో రెండు వాటర్ కూలర్లు బహుకరించడమైనది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి ప్రసంగిస్తూ, రోటరీ వ్యవస్థాపకులు స్వర్గీయ పాల్ హారీస్ జన్మదిన సందర్భంగా గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రికి వాటర్ కూలర్లు రోటరీ క్లబ్ ద్వారా ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని, దాత శివరామిరెడ్డి మరియు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మయూరి శ్యామ్ యాదవ్ ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం జరిగిందని వారిద్దరికి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. పాస్ట్ ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి ప్రసంగిస్తూ రోటరీ వ్యవస్థాపకులు స్వర్గీయ పాల్ హారీస్ జయంతి సందర్భంగా జోహార్లు అర్పించారు. దాత శివ రామిరెడ్డిని ప్రశంసిస్తూ, అభినందనలు తెలిపారు. హస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సెరీనా ప్రసంగిస్తూ, గూడూరు రోటరీ క్లబ్ వారి సేవలు చాలా గొప్ప గా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ బి.శ్యామ్ సుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి జి.జి.నాయుడు, పిడీజి మునిగిరీష్, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ బి.దశరధరామిరెడ్డి, రోటేరియన్స్ రఘురామిరెడ్డి, బాలకృష్ణ రాజు, కిరణ్ చక్రవర్తి, రవీంద్రరెడ్డి, రాంప్రసాద్, సురేష్, రవికుమార్, పి.కృష్ణ, బలరాంరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిఎన్ఆర్ సోషల్ సర్వీస్ స్టేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు



వెంకటగిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: జిఎన్ఆర్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ద్వారా విరివిగా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు తెలిపారు. వేసవి సెలవుల సందర్భంగా వెంకటగిరిలోనే జిఎన్ఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 2020వ సంవత్సరంలో జిఎన్ఆర్ సర్వీస్ ట్రస్టును ప్రారంభించామని తెలిపారు. విద్య వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత చేస్తున్నట్లు చెప్పారు. అనేకమంది పేద విద్యార్థులకు చదువుకునేందుకు సంస్థ ద్వారా తగు ఆర్థిక సహాయాన్ని అందించి చేయూత ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి డాక్టర్ రవీంద్రబాబు, ట్రైనర్ నాగరాజు తదితరులు.

## మంత్రి ఆనంను సన్మానించిన నెలవల



నాయుడుపేట ఏప్రిల్ 19 ప్రభాతవార్త : రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డిని సూళ్ళూరుపేట తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యం నెల్లూరు నగరంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. సూళ్ళూరుపేట నియోజకవర్గంలో చోటుచేసుకొంటున్న సమస్యలపై మంత్రి ఆనంతో చర్చించారు. నియోజకవర్గంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట మున్సిపాల్టి చేర్మెన్ 786 రఫి, తెదేపా నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పేటలో స్వేచ్ఛ ఆంధ్ర-స్వేచ్ఛ దివస్‌పై ర్యాలీ



నాయుడుపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : పట్టణ ంలో మున్సిపాల్టి కమిషనర్ షేక్ పజులుల్లా ఆధ్వర్యంలో స్వేచ్ఛఆంధ్ర- సేచ్ఛ దివస్‌పై అవగాహన కల్పిస్తూ శనివారం ర్యాలీ నిర్వహించారు. మున్సిపాల్టి కార్యాలయం నుండి బజారు వీధులు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు మున్సిపాల్టి అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేర్ సర్కిల్ వద్ద మాన వహారం చేపట్టారు. ఈసందర్భంగా మున్సిపాల్టి కమిషనర్ షేక్ పజులుల్లా మాట్లడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశ్రుభ్రంగా ఉంచుకొన్నప్పుడు ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల మెరకు నెలలో ప్రతిమూడవ శనివారం నాయుడుపేట పట్టణ ప్రజలను చైతన్యం చేసేందుకే సేచ్ఛఆంధ్ర, సేచ్ఛదివస్ నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాల్టి, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగివుండాలి



నాయుడుపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : వేసవికాలం కావడంతో అగ్ని ప్రమాదాలపై ప్రతిఒక్కరు పూర్తిస్థాయిలో అవగాహన కలిగివుండాలని నాయుడుపేట అగ్నిమాపక అధికారి డివి రమణయ్య తెలియ జేశారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులకు సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. గ్యాస్ సిలీండర్‌లీకై అగ్నిప్రమాదాలు సంబవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రర్తలను డెమో ద్వారచేసి అర్ధమైయ్యే విధంగా వివరించారు. అగ్నిప్రమాదాల విషయంలో ముందస్తూ జాగ్రర్తలు తీసుకోవడం వల్లన అగ్నిప్రమాదాలు నివారించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, వైద్యధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## టాస్క్ ఫోర్సులో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర



తిరుపతి కార్పొరేషన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ కార్యాలయం ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈవ్యర్థాలు, చెత్త సేకరణ చేపట్టారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో కపిలతీర్థం సమీపంలోని టాస్క్ ఫోర్సు కార్యాలయంలో సిబ్బంది ఈవ్యర్థాల సేకరణ చేపట్టారు. టాస్క్ ఫోర్సు సిబ్బంది శ్రమదానం చేసి కార్యాలయంలోని వివిధ విభాగాల్లోని ఈవ్యర్థాలను సేకరించారు. దీంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలు, చెత్త, వ్యర్థాలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. వీటిని త్వరలోనే రీ సైక్లింగ్ చేయడం లేదా తొలగించడం చేస్తామని టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయిగిరిధర్, ఎసీఎఫ్ జే.శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ మురళీకృష్ణ, ఆర్ఎస్ఐ లు విశ్వనాథ్, లింగాధర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్పందించి పేదల ఇండ్లకు కరెంట్ ఇవ్వాలి



తిరుపతిరూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం తుమ్మలగుంటలో పేదలు నిర్మించుకున్న ఇండ్లకు కరెంట్ మీటర్లు ఇవ్వకుండా ఎమ్మెల్యే పలివర్తి నాని అడ్డు చెప్పడం దుర్మార్గపు చర్య అని బాధితులు ఆవేదన వ్యక్తం చేసారు. శనివారం తుమ్మలగుంట పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ సుబ్బరామిరెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఎంపిటిసి బుజ్జమ్మతో కలిసి బాధితులు మీడియా సమావేశం నిర్వహించారు. కరెంట్ మీటరు మంజూరుకు గ్రామ పంచాయతీ అధికారి అనుమతి పత్రం ఇచ్చిన, విద్యుత్ అధికారులు మాత్రం ఎమ్మెల్యే చెబితే ఇస్తామని చెప్పడం బాధాకరం అన్నారు. ఎన్నికల ముందు పేదల పక్షాన పోరాడిన ఎమ్మెల్యే నాని, అధికారం వచ్చాక పేదల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని వాపోయారు. ప్రజలకు మంచి చేస్తారని...పేదలకు అండగా ఉంటారని అఖండ మెజార్టీతో గెలిపిస్తే...పేదలపై చూపే కరణ ఇదేనా అని ప్రశ్నించారు. వారం రోజుల్లో విద్యుత్ మీటర్లుకు అనుమతి ఇవ్వకుంటే విద్యుత్ కార్యాలయం ముందు భైఠాయించి, పోరాడి విద్యుత్ మీటర్లు సాధిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని పేదల పట్ల పెద్ద మనస్సు చేసుకుని విద్యుత్ మీటర్లు ఇప్పించాలని కోరారు.

## పర్యావరణ ప్రభావాలపై విస్తృత అవగాహన : ఎంపిడిఓ



వాకాడు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మూడోవారం స్వచ్ఛ ఆంధ్ర ప్రతి ఆఫీసులోనూ శుభ్రం చేసుకోవడం ఏవైతే ఎలక్ట్రిక్ సంబంధించిన అవేర్నెస్ ఇవ్వడం ప్లాస్టిక్ మీద అవేర్నెస్ ఇవ్వడం అందులో భాగంగా శనివారం ఎమ్మార్వో ఆఫీస్‌లో రికార్డు రూమ్ లోనూ, ఆఫీసు పరిసరాలలోనూ స్వచ్ఛతగా పరిశుభ్రత చేసారు. ప్రతి స్టాప్ నెంబర్స్ ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపిడిఓ ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ పెరుగుతున్న ఈవ్యర్థాలు ఆరోగ్యం, పర్యావరణంపై దాని ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించాలని, అప్‌గ్రేడ్‌పై ప్రచారాలను నిర్వహించాలని శాస్త్రీయంగా బాధ్యతాయుతంగా పారవేయడం అలవాటు చేసుకోవాలని, స్థానిక సంస్థలలో ఈవ్యర్థాల సేకరణ కియోస్క్‌లను ఏర్పాటు చెస్తామని తెలిపారు. స్థానిక విక్రేతలకు ఈ వేస్ట్ ఇవ్వడం ద్వారా అశాస్త్రీయ రీసైక్లింగ్‌ను నిరోధించవచ్చని తెలిపారు, విలువైన లోహాలను తిరిగి పొందడానికి బ్యాటరీలు, బల్బులు మరియు ఎలక్ట్రానిక్స్ వంటి ఇ వ్యర్థాలను తప్పుగా పారవేయడం వల్ల కలిగే ప్రమాదకరమైన ప్రమాదాలను నివార్నిచడానికి చర్యలు గై కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి పి ప్రవళిక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాసింగాడుకుప్పంలో స్పెషల్ డ్రైవ్ ప్రదర్శన




తడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మండలం కారూరు పంచాయతీ పరిధిలోని కాసింగాడుకుప్పం ఎంఎం యుపి స్కూల్లో వచ్చే విద్యా సంవత్సరం కొత్తగా పిల్లలను చేర్చుకునేందుకు టీచర్లు ప్రదర్శన చేశారు. ఈ ఒక్కరోజే ఆరుగురు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్చుకున్నట్లు ప్రధానోపాధ్యాయుడు టి.రఘు రామయ్య తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇక్కడి ఎంపియుపి పాఠశాల ఉన్నత పాఠశాలగా అభివృద్ధి చేస్తున్నట్లు అధికారుల నుంచి సమాచారం వచ్చిందని ఆయన తెలిపారు. దానికితోడు మోడల్ ప్రైమరీ స్కూలుగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరిముల్లా, పద్మజారాణి, సుధాకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం నుంచి పడి వ్యక్తికి గాయాలు

చిల్లకూరు,ఏప్రిల్ 19 ప్రభాతవార్త : మండలంలో జరిగిన రోడ్డు యాక్సిడెంట్ కోట మండలం తిమ్మనాయుడుపాలెం గ్రామానికి చెందిన మద్రి వెంకటేశ్వర్లు (50) గూడూరులో వెలుగు ఆఫీస్ నందు పని చేసుకుని తిరిగి కోటకు వెళుతూ ఉండగా నెల్లూరు నుండి చెన్నై రోడ్డు మీద అమరావతి హోటల్ ఆపోజిట్‌లో ఎదురుగా ఒక కుక్క అడ్డు రావడం వలన సదరు వ్యక్తి కుక్కను తప్పించిపోయి స్కిడ్ అయ్యి తనకు తానుగా కిందపడి తన ఎడమ కనుబొమ్మ పైన వాపుడు గాయము గడ్డం కింద చిన్న గాయము దూకుడు గాయాలైంది. గూడూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు.

## తడలో ఈ-వేస్ట్ కార్యక్రమంలో పరిశుభ్రత



తడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు శనివారం తడ మండల పరిషత్ కార్యాలయంలో ఈ-వేస్ట్‌ను గుర్తించి అంతా ఒక్కచోటకు చేర్చి భద్రపరిచారు. మండల పరిషత్ కార్యాలయంలో బూజు దులపడం, ఫైళ్లకు సంబంధించిన ర్యాకులు శుభ్రపరచడం చేశారు. కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంటే పనులు కూడా చకచకా జరుగుతాయని ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎన్.విజయకుమార్ తెలిపారు. మండల అధ్యక్షుడు కెలివి రఘు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుడ్‌ఫ్రైడే వేడుకల్లో భాగంగా ప్రదర్శన



తడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: గుడ్ ఫ్రైడే వేడుకల్లో భాగంగా శనివారం తడలో క్రైస్తవ సోదరులు రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీసిటీ జీరో పాయింట్ నుంచి మొదలైన ప్రదర్శన తడ బజారు మీదుగా కొనసాగింది. తడ, తడకండ్రిగలోని పలు వీధుల్లో ప్రార్ధనలు చేస్తూ క్రైస్తవ సోదరులు స్థానిక సెయింట్ జాన్స్ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పాస్టర్ వై.రాజేష్, సంఘ చైర్మన్ జాన్ శశికుమార్, చిలమత్తూరు లూథరన్ సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## వరకట్నం వేధింపుల కేసు నమోదు

కోట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మండలం విద్యానగర్‌కు చెందిన ముహతాజ్‌ను ఆమె భర్త జాకీర్, అత్తమామలు వరకట్నం కోసం వేధిస్తున్నారని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు అందడంతో ఎస్ఐ పవన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమగ్రంగా విచారించి భర్త, అత్తామామలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

## రన్ ఫర్ జీసెస్ ర్యాలీ

కోట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మండలం రంగన్నగుంట నుంచి కోట క్రాస్‌రోడ్డు వరకు శనివారం కెవిసి పాస్టర్ అండ్ లీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిసి ప్రతినిధులు దినకర్‌బాబు, నవాబాబు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల పాస్టర్లు, లీడర్లు, క్రైస్తవులు పాల్గొని ప్రభువు సందేశాన్ని వివరించారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు మాక్‌డ్రిల్



కోట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: కోటలోని ప్రభుత్వా సుపత్రిలో అగ్ని ప్రమాదాల నివారణపై శనివారం అగ్నిమాపక శాఖ అధికారి హరీష్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. అనుకోకుండా ఆసుపత్రిలో మంటలు ఏర్పడితే ఎలాంటి నివారణ చర్యలు చేపట్టాలనే అంశంపై వివరించారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించు గోడపత్రికలు, కరపత్రాలు పంపిణీ చేశారు. అపార్ట్‌మెంట్లు, ఇతర నివాస ప్రాంతాల్లో గ్యాస్, విద్యుత్ వలన కలిగే అగ్ని ప్రమాదాల నివారణపై సూచనలిచ్చారు. ఆసుపత్రులలో సిబ్బందికి ప్రమాదాల నివారణ, యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించారు. పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాసులు వంటి మండే వస్తువులు ఇవ్వకూడదన్నారు. కాల్చిన సిగరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు ఆర్పకుండా బయట పడేయవద్దని సూచించారు. ఇళ్లల్లో, భవనాల్లో ఐఎస్ఐ విద్యుత్ పరికరాలు వినియోగించాలన్నారు. వంటగదిలో గాలి, వెలుతురు ఉండేలా చూడాలన్నారు. పాడైపోయిన గ్యాస్ పైపులను తక్షణమే మార్చాలని సూచించారు. గ్యాస్ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్‌ను బంద్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండి సిద్దిక్, సిహెచ్ శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తీర్థం పుచ్చుకున్న దేవిక చౌదరి



బాలాయపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : వైసిపి నాయకురాలు రావి దేవిక చౌదరి భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్నారు. బిజెపిలో చేరడమే కాదు పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని పురంధేశ్వరి పిలుపునిచ్చారు. రాజకీయ కుటుంబానికి చెందిన దేవికా చౌదరి వైసీపీలో పని చేస్తూ రాజీనామా చేశారు. అయితే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విధానాలుకు ఆకర్షితులై పురంధేశ్వరి సమక్షంలో పార్టీలో చేరానని దేవికా చౌదరి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఈ వేస్ట్ కలెక్షన్ పాయింట్ ఏర్పాటు : ఎంపీడీవో



బాలాయపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ వేస్ట్ కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న పనికిరాని వ్యర్థాలు, కంప్యూటర్లు, వైర్లు, ఫ్యాన్లు, మీటర్లు సేకరించి ఈ వెస్ట్ కలెక్షన్ కంట్రోల్ పాయింట్‌లో పలు శాఖల అధికారులు అంద జేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో డీజే వినీల్ కుమార్ కోరారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ వేస్ట్ కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ కార్యాలయాల్లో పనికిరాని ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సేకరించారు. వెంగమాంబపురం బిసి బాలుర వసతి గృహంలో స్వచ్ఛ ఆంధ్ర దివాస్ సందర్భంగా విద్యార్థులు, వార్డెన్, సిబ్బంది మొక్కలు నాటారు. విద్యార్థులు వసతి గృహం నుంచి బస్టాండు ప్రాంగణం వరకు ర్యాలీ చేపట్టారు. వార్డెన్ శ్రీనివాసులు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. హాస్టల్‌లో ఈ వెస్ట్ కంట్రోల్ పాయింట్ ఏర్పాటు చేశారు. బాలాయపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని టి.లియో, సిబ్బంది హాస్పటల్ ఆవరణను చీపుర్లు చేతబట్టి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి మోహన రాజు, ఏపిఎం పోలమ్మ, పంచాయతీ కార్యదర్శి లీలావతి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలను ఢీ కొన్న ఆటో



బాలాయపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : గూడూరు నుంచి బాలాయపల్లికి వస్తున్న ఆటో వెంకటగిరి నుంచి గూడూరు వైపు వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాల గురయ్యారు. డక్కిలి మండలం మాటుమడుగు గ్రామానికి చెందిన రత్నం, వెంగమ నాయుడుపల్లికు చెందిన ఎలక్ట్రిషన్ చంటిలకు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో గూడూరు ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సుబ్రమణ్యం గ్రామం నుంచి కూలీలను ఆటోలో ఓ ప్రైవేట్ కంపెనీలో దింపి తిరిగి వస్తుండగా బాలాయపల్లి జెడ్పి స్కూల్ సమీపంలో ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి



బాలాయపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని వెంగమాంబ పురం బిసి హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు తెలిపారు. హాస్టల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. చెత్తాచెదారాన్ని వీధుల్లో వేయకుండా పంచాయతీ సిబ్బందికి అందజే యాలని సూచించారు. ఇళ్ల పరిసర ప్రాంతాల్లో మొక్కల నాటుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారం తీసుకోవాలి : సిడిపిఓ



బాలాయపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకుంటే తల్లి బిడ్డఆరోగ్యంగా ఉండాలని సిడిపిఓ షాంషాద్ బేగం తెలిపారు. మండలంలోని కాలగందా ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలోపోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1000 రోజులు కార్యక్రమం గురించి ఆమె వివరించారు. గర్భం దాల్చినప్పటి నుండి డెలివరీ అయిన రెండు సంవత్సరాలు వరకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గర్భవతి అయిన వెంటనే అంగన్వాడి కేంద్రాల్లో పేరు నమోదు చేసుకోవాలని చెప్పారు. నాలుగు నెలలు టిటి ఇంజక్షన్ వేసుకోవాలని, అంగన్వాడి కేంద్రంలో ఎస్ ఎన్ పి గర్భవతి తినాలి, కనీసం నాలుగు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. బిడ్డ పుట్టిన అరగంటలో మురళి పాలు ఇవ్వాలని, ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని సూచించారు. గర్భవతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు లక్ష్మి, పోలమ్మ పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలందరూ ప్రభుత్వ బడిలోనే చేరాలి : ఎంపీడీవో



పుత్తూరు రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: బడిఈడు పిల్లలందరూ ప్రభుత్వ బడిలోనే చేరాలని ఎంపీడీవో రమేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం పుత్తూరు మండల అభివృద్ధి కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి రమేష్‌బాబు, మండల విద్యాశాఖ అధికారులు తిరుమలరాజు, బాలసుబ్రహ్మణ్యంలు, ఐసీడీఎస్ పీవో ప్రమీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన మోడల్ స్కూల్స్, బేసిక్ ప్రైమరీ స్కూల్స్ ఫౌండేషన్ స్కూల్స్‌లో బడిఈడు పిల్లలు అందరూ ప్రభుత్వబడిలోనే చేరాలని తెలియజేస్తూ, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ, గ్రామ పెద్దలతో ఉపాధ్యా యులు, అంగన్‌వాడీలు మాట్లాడి ప్రభుత్వ బడులు బలోపేతానికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు. అదే విధంగా ప్రైవేటు స్కూళ్ళలో చదివే పిల్లలు సైతం ప్రభుత్వ బడిలో చేరే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ బడిలో శిక్షన పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యనఉ ప్రభుత్వం అందిస్తుందని, పిల్లలకు కావలసిన అన్ని సౌకర్యాలు ఉన్నాయని, తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూల్‌గా ఏర్పాటు చేసిన నేపథ్యంలో గ్రామాల్లో తల్లిదండ్రులుగా ఉన్న వారు పిల్లను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని, అదే విధంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవానలి సూచించారు. ఎంఈవో తిరుమలరాజు మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ స్కూలులో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటారని, 1 నుంచి 5 తరగతులకు 5 మంది ఉపాధ్యాయులు ఉంటూ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అందరికి నాణ్యమైన విద్యను బోధిస్తారని తెలియజేశారు. ఎంపీఎస్ పాఠశాల ద్వారా విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని తెలిపారు. కొంత మంది తమ పాఠశాలను ఎంపీఎస్‌గా చేయాలని కోరారని, విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంపీఎస్ పాఠవాలను ఏర్పాటు చేయడం వీలవుతుందని తెలిపారు. ఐసీడీఎస్ పీవో ప్రమీల మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల వలన చాలా మంది అప్పుల పాలవుతున్నారన్నారు. మా పరిధిలో ఉన్న 5 ప్లస్ పిల్లలను తల్లిదండ్రులు అందరితో మేము మాట్లాడి ప్రభుత్వ బడిలో చేరే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు గీతాంజలి, సంధ్యావాణి, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు... శివయ్య ప్రసాదాలు



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19ప్రభాతవార్త : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను ఆయన నివాసంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ యువసేన ఇన్‌ఛార్జి మన్నేపల్లి ఈశ్వం మాదిగ, మరియు పట్టణ యువత అధ్యక్షుడు పాలూరి వెంకటముని మాదిగలు మర్యాద పూర్వకంగా కలసి శివయ్య శేషవస్త్రంతో సత్కరించి శ్రీకాళహస్తీశ్వరుని తీర్థప్రసాదాలను అందించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇచ్చిన సందర్భంగా ఆయన్ను కలిసినట్లు వివరించారు.

## నేడు పన్నూరులో ఉచిత వైద్య శిబిరం

విజయపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: ఆదివారం పన్నూరులోకార్తీక్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కుమార్‌తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని, ఎన్‌టీఆర్ వైద్యసేవ, ఈహెచ్ఎస్, ప్రైవేటు ఇన్సూరెన్స్ ద్వారా ఆపరేషన్ చేస్తామని కంటి వైద్య నిపుణులు నరహరి, సునీల్ తెలిపారు.

## దళితులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తాం : ఎమ్మెల్యే



బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: కనమ నంబేడు గ్రామం దళితులు సీపీఐ నాయకులు చిన్నిరాజు, కత్తి ధర్మయ్య ఆధ్వర్యంలో 39 రోజులుగా ఇంటి పట్టాల కోసం రిలే నిరాహారదీక్ష కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ రిలే నిరాహారదీక్ష కార్యక్రమాలను గమనించిన ఎమ్మెల్యే ఆదిమూలం రిలే నిరాహారదీక్ష శిబిరంను చేరుకుని విషయం అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే, తహసీల్దార్ శ్రీదేవిని కలసి సమస్యపై చర్చించారు. తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రిలే నిరాహారదీక్ష శిబిరానికి చేరుకుని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో ఎమ్మెల్యే చేతుల మీదుగా రిలే నిరాహారదీక్ష శిబిరంలోని దళితులకు మజ్జిగ అందించి దీక్ష విరమింప చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నిరుపేదలకు అర్హత కలిగిన వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని, మంజూరైన స్థలాల్లో పక్కా గృహాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని, ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు కేటాయించి పక్కా గృహాల పనులు నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. సీపీఐ నాయకులు చిన్నిరాజు, కత్తి ధర్మయ్య, డిప్యూటీ తహసీల్దార్ చంద్రబాబునాయుడు, ఆర్ఐ నల్లయ్య, గ్రామస్తులు రమణయ్య, సుబ్రహ్మణ్యం, గోయల్ బాబు, మహిళలు పాల్గొన్నారు.

